RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8

సంచిక (Issue) : 280 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

ఆదివారం 19, ఫిబ్రవరి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## దేశ ప్రయోజనాలకన్నా దోస్త్ ప్రయోజనాలే ముఖ్యం

బయ్యారం స్టీల్ ప్లాంట్‌పై మాట తప్పిన ప్రధాని

క్రిశాంక్ ట్వీట్‌ను రీ ట్వీట్ చేసిన మంత్రి కెటిఆర్



**హైదరాబాద్,ఫిబ్రవరి18(ప్రజామంటలు):** మోదీజీకి దేశ ప్రయోజనాలకంటే స్నేహితుడి ప్రయోజనాలే ఎక్కువ కావడం సిగ్గుచేటని మంత్రి కెటిఆర్

## వేములవాడను విస్మరించిన కెసిఆర్

- భక్తులకు వసతి కల్పించడంలో విఫలం
- రాజన్నను దర్శించుకున్న బండి సంజయ్ విమర్శలు

**వేములవాడ, ఫిబ్రవరి18 (ప్రజామంటలు):** సీఎం కేసీఆర్‌ను వదిలిపెట్టే ప్రసక్తే లేదని బీజేపీ తెలంగాణ చీఫ్ బండి సంజయ్ అన్నారు. వేములవాడలో భక్తులకు కనీస సౌకర్యాలు కూడా కల్పించని కేసీఆర్ ను ఆ శివుడు, మోడీ తప్పకుండా చూస్తారని అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా వేములవాడ రాజరాజేశ్వర స్వామిని బండి సంజయ్ దర్శించుకున్నారు.

మిగతా... 2లో



## 22న ఢిల్లీ మేయర్ ఎన్నిక నిర్వహించండి

- లెఫ్టినెంట్ గవర్నర్‌ను కోరిన కేజ్రీవాల్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి18(ప్రజామంటలు):** ఢిల్లీ మేయర్ ఎన్నికను ఈ నెల 22న నిర్వహించనున్నారు. సుప్రీం ఆదేశాలతో 22న ఎన్నిక నిర్వహిం యాల్సిందిగా లెఫ్టినెంట్ గవర్నర్ వికె. సక్సేనాను సీఎం అరవింద్ కేజ్రీవాల్ కోరారు. ఈ విషయాన్ని ట్విట్టర్ ద్వారా ఆయన వెల్లడిం చారు. ఢిల్లీ మేయర్ ఎన్నికపై సుప్రీంకోర్టు

మిగతా... 2లో




## కునో జాతీయ పార్క్‌కు మరో 12 చీతాలు

- పార్క్‌లో విడుదల చేసిన సిఎం శివరాజ్

**గ్వాలియర్, ఫిబ్రవరి18 (ప్రజామంటలు):** దేశంలో చీతాల సంఖ్య మరింత పెరిగింది. దక్షిణాఫ్రికాతో ఒప్పం దంలో భాగంగా 12 చీతాలను శనివారం భారత్‌కు తీసుకొచ్చారు. ఈ వన్యప్రాణులను తీసుకుని జోహన్నెస్‌బర్గ్ నుంచి బయల్దేరిన వాయుసేనకు చెందిన సీ-17 విమానం ఈ ఉదయం గ్వాలియర్ ఎయిర్‌బేస్‌లో దిగింది.

మిగతా... 2లో





## తక్షణమే రాష్ట్రాలకు జిఎస్టీ బకాయిలు

- పలు వస్తువులపై జిఎస్టీ తగ్గింపులు
- మండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు నిర్మల వెల్లడి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి18(ప్రజామంటలు):** రాష్ట్రాలకు బకాయి ఉన్న జీఎస్టీ పరిహారం మొత్తాన్ని తక్షణమే విడుదల చేస్తున్నట్లు కేంద్ర


మిగతా... 2లో

## వారణాసిలో ప్రత్యేక అభిషేకాలు

- గంగా స్నానంతో పాటు జలాభిషేకాలు
- ఏడాదికి ఒక్కరోజైనా శివార్చన చేస్తే ముక్తి

**వారణాసి,ఫిబ్రవరి18(ప్రజామంటలు):** శివుడు అభిషేక ప్రియుడే గాకుండా.. అలాగే బిల్వదళ ప్రియుడు. శివుడు ఎలా పిలిచినా అనుగ్రహి స్తాడని అందుకే భోళాశంకరుడని పురాణాలు కూడా చెబుతున్నాయి. అందుకే శివరాత్రిని పురస్కరించుకుని కాశీ, సోమనాథ్,శ్రీశైలం, కాళహస్తి తదితర క్షేత్రాల్లో అభిషేకాలు, బిల్వా ర్చనలను శివరాత్రినాడు విధిగా చేపట్టారు. పరమశివుడు లింగా కారంలో పుట్టినరోజు కావడంచేత శివుడికి ఇష్టమైన ఆ రోజున శివపూజ జరపడం మంచిదని శివపురాణం చెబుతోంది. వారణాసిలో

మిగతా... 2లో





# శివనామస్మరణలో...

**శివరాత్రి శోభను సంతరించుకున్న శైవక్షేత్రాలు**

**శైవక్షేత్రాల్లో ప్రత్యేక అభిషేకాలు**

**భారీగా తరలివచ్చిన భక్తులు**

**శివనామస్మరణతో మార్మోగుతున్న ఆలయాలు**

**హైదరాబాద్,ఫిబ్రవరి18(ప్రజామంటలు):** రాష్ట్ర వ్యాప్తంగా శైవక్షేత్రాలు శివరాత్రి శోభను సంతరించుకున్నాయి. ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శివరాత్రి పర్వదినం సందర్భంగా తెల్లవారుజాము నుంచి ఆలయాల వద్ద త్రినేత్రుడిని దర్శించుకోవడానికి పెద్దసంఖ్యలో భక్తులు బారులుతీరారు. ఆలయ ఆవరణలో దీపారాదన చేస్తున్నారు. ఆదియోగికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. అభిశేక ప్రియుడైన ముక్కంటికి బిల్వపత్రాలు సమర్పించుకుంటున్నారు. శివనామ స్మరణలతో ఆలయాలు మార్మోగుతున్నాయి. శివోహం అంటూ గరళ కంఠుడిని స్మరించుకుంటున్నారు. ప్రసిద్ధ శైవ క్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయం, ఏడుపాయల వనదుర్గాభవానిమాత ఆలయం, కీసరగుట్ట, జోగులాంబ గద్వాల జిల్లాలోని జోగులాంబ ఆలయం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి, కోటగుళ్లు, ములుగు జిల్లాలోని రామప్ప, మహబూబాబాద్ జిల్లాలోని కురవి వీరభద్రస్వామి, హనుమకొండలోని వేయిస్తంభాల రుద్రేశ్వర ఆలయం, మెట్టుగుట్ట రామలింగేశ్వరస్వామి, జనగామ జిల్లాలోని పాలకుర్తి సోమేశ్వరస్వామి, వరంగల్‌లోని స్వయంభూ శంభులింగేశ్వరస్వామి, కాశీబుగ్గలోని కాశీవిశ్వేశ్వరాలయం, ధర్మపురి, కొడువటూరు, హైదరాబాద్‌లోని బంజారాహిల్స్, వనస్థలిపురం, ఓల్డ్‌సిటీలో శివాలయాల్లో భక్తులు బారులుతీరారు.నల్లగొండ జిల్లా మేళ్లచెర్వులోని స్వయంభూ శంభులింగేశ్వరాలయం, నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు లోని పార్వతీ జడల రామలింగేశ్వరాలయం, దామచర్ల మండలంలోని వాడపల్లి శైవాలయం, నల్లగొండలోని పానగల్లు చాయా సోమేశ్వరాలయంలో శివరాత్రి వేడుకల్లో భక్తులు భారీగా పాల్గొన్నారు. వేములవాడ రాజన్న క్షేత్రానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో స్వామివారి దర్శనానికి 8 గంటల సమయం పట్టింది. గర్భాలయంలో జరిగే అభిషేక పూజలను అధికారులు రద్దు చేశారు. శని, ఆదివారాల్లో భక్తులందరికీ లఘు దర్శనం కల్పిస్తున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి భక్తులు తరలివస్తున్నారు. త్రివేణి సంగమ గోదావరిలో భక్తులు స్నానాలు ఆచరిస్తున్నారు.



## భక్తుల రాకతో శ్రీశైలంలో శివరాత్రి శోభ

- భారీగా తరలి రావడంతో సందడిగా గిరులు
- పాతాళగంగలో పుణ్యస్నానాలు అచరించిన భక్తులు

**శ్రీశైలం,ఫిబ్రవరి18(ప్రజామంటలు):** ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీశైలం శ్రీభ్రమరాంబికామల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు కన్నులపండువగా జరుగుతున్నాయి. భక్తులతో శ్రీశైలం కిటకిటలాడుతోంది. శివనామస్మరణతో ఆలయ పురవీధులు మారుమ్రోగుతున్నాయి. స్వామి దర్శనం కోసం శ్రీశైలం ఆలయానికి భక్త జనం పోటెత్తింది. ఆలయ క్యూలైన్లు భక్తులతో కిక్కిరిశాయి. 13 కంపార్ట్‌మెంట్లు భక్తులతో నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి సుమారు 8 గంటల సమయం పడుతోంది. శ్రీశైలం ఆలయం శివనామ స్మరణతో మార్మోగిపోతోంది. పాతాళగంగలో భక్తులు పుణ్య స్నానాలచరిస్తున్నారు. అలాగే శ్రీశైలంలో వైభవంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. సాయంత్రం స్వామి అమ్మవార్లకు నంది వాహన సేవ అందించనున్నారు. నంది వాహనంపై స్వామి అమ్మవార్లు భక్తులకు దర్శనమివ్వనున్నారు. అర్ధరాత్రి పాగాలంకరణ, కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు. శ్రీశైలానికి

మిగతా... 2లో



## జోగులాంబ ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

- ఆలయ అభివృద్ధికై సీఎం కేసీఆర్ కట్టుబడి ఉన్నారు
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వెల్లడి

**జోగులాంబ గద్వాల, ఫిబ్రవరి18 (ప్రజా మంటలు):** అలంపూర్‌లోని బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాన్ని అద్భుతమైన పుణ్యక్షేత్రంగా తీర్చి దిద్దుతాం అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. జోగులాంబ ఆలయ అభివృద్ధికై సీఎం కేసీఆర్ కట్టుబడి ఉన్నారని ఆమె స్పష్టం చేశారు. ఈ ఆలయానికి ఇతర రాష్ట్రాల నుండి రవాణా సౌకర్యాలు మెరుగు పరుస్తామని కవిత

మిగతా... 2లో

## వేములవాడలో పట్టువస్త్రాలు సమర్పించిన ఇంద్రకరణ్ రెడ్డి

- పాలకుర్తిలో ఎర్రబెల్లి, నల్లగొండలో గుత్తా సుఖేందర్ పూజలు


**వేములవాడ, ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** రాష్ట్రంలో ప్రసిద్ధ శైవక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. శివరాత్రి సందర్భంగా వేములవాడకు భక్తులు పోటె త్తారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు.వేములాడ రాజ న్నకు దేవా దాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి దంపతులు రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం రాజరాజే శ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు తిరుమల తిరుపతి దేవస్థానం



(టీటీడీ) తరపున ఏఈవో హరీంద్రనాథ్ స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. మహా శివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ పుణ్యక్షేత్రం, స్వయంభు

మిగతా... 2లో

## ప్రజానాడి





## సంస్కరణ పేరుతో ప్రజాధనం లూటీ

**కేంద్ర విద్యుత్ విధానంపై మంత్రి జగదీశ్ రెడ్డి ఆగ్రహం**

**సూర్యపేట,ఫిబ్రవరి18(ప్రజామంటలు):** విదేశీ బొగ్గు నిల్వలతో తయారు చేసిన విద్యుత్ ను రూ. 50 వరకు అమ్ముకోవచ్చన్న కేంద్ర ఈ ఆర్ సీ నిర్ణయం పై విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు విద్యుత్ సౌకర్యాన్ని దూరం చేసేందుకు కేంద్రం కుట్రలు చేస్తుందని మండి పడ్డారు.ఆదాని లాంటి ప్రైవేట్ కంపెనీలకు లాభం చేకూర్చేందుకు బీజేపీ యత్నిస్తుందని ఆయన ఆరోపించారు. కేంద్రం దేశ భక్తి మాటున దేశానికి ద్రోహం చేస్తుందని మంత్రి జగదీశ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ మోడీ ఆదానీల స్నేహ బంధం ప్రజలకు అర్ధమౌతుందని, బీజేపీ కుట్రలను ప్రజలు తీపికొట్టాలని మంత్రి పిలుపునిచ్చారు. కేంద్ర మంత్రి నిర్మల్ సీతారామన్ ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదువుతుందని అన్నారు.



ఎఫ్ఆర్‌బీఎం పరిధిలోనే రాష్ట్రం అప్పులు చేస్తుందని స్పష్టం చేశారు. పరిమితికి మించి అప్పులు చేసింది కేంద్రమేనని తెలిపారు. ప్రజల అభివృద్ధి కోసం తెలంగాణా అప్పులు తీసుకొచ్చి

మిగతా... 2లో



## మెదక్ జిల్లాలో లాకప్ డెత్ ఘటన

- విచారణకు ఆదేశించిన డిజిపి అంజనీ కుమార్

**మెదక్,ఫిబ్రవరి18(ప్రజామంటలు):** మెదక్ జిల్లాలో లాకప్ డెత్ ఘటనపై డీజీపీ అంజనీ కుమార్ సీరియస్ అయ్యారు. ఈ కేసుకు సంబంధించి పూర్తి దర్యాప్తు చేయాలని ఐజీ చంద్రశేఖర్ రెడ్డిని ఆదేశించారు. ఘట నకు కారణమైన మెదక్ సీఐ,ఎస్ఐ పై చర్యలు తీసు కోవాలని జిల్లా ఎస్పీని ఆదేశించారు. చైన్ స్నాచింగ్‌కు పాల్పడ్డాడనే అనుమానంతో మెదక్ పట్టణానికి చెందిన ఖదీర్‌ఖాన్‌ను జనవరి 29న పోలీసులు అరెస్ట్ చేశారు. ఫిబ్రవరి 2 వరకు స్టేషన్‌లో

మిగతా... 2లో

## నందమూరి తారకరత్న మృతి

**తిరుపతి, ఫిబ్రవరి18(ప్రజామంటలు):** టాలీవుడ్ నటుడు నందమూరి తారకరత్న మృతి పట్ల సినీ, రాజకీయ ప్రముఖుల నివాళులు అర్పించారు. తారకతర్న మృతి పట్ల హీరో రవితేజ, నాగశౌర్యతోపాటు జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాజకీయ నేతలు, టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, రావుల చంద్రశేఖరరెడ్డి, బక్కిన, అర్వింద్ కుమార్ గౌడ్ సంతాపం తెలిపారు. టాలీవుడ్ నటుడు నందమూరి తారకరత్న శనివారం రాత్రి తుదిశ్వాస విడిచారు.



ఆయన మరణంతో కుటుంబ సభ్యులు, నందమూరి, నారా అభిమానులు, టీడీపీ కార్యకర్తలు శోకసంద్రంలో మునిగి పోయారు. మూడు వారాల కిందట టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో తారక రత్నకు గుండెపోటు వచ్చింది. ఆరోగ్యం మెరుగుకాక పోవడంతో అర్ధరాత్రి కుప్పం నుంచి బెంగళూరులోని నారాయణ హృదయాలయ ఆస్పత్రికి తరలించారు. వైద్య నిపుణులు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలించలేదు. 23 రోజులుగా బెంగళూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తారకరత్న శనివారం రాత్రి తుదిశ్వాస విడిచారు.

# దేశ ప్రయోజనాలకన్నా దోస్త్ ప్రయోజనాలే ముఖ్యం

**మొదటి పేజీ తరువాయి..**
విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో బయ్యారం స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయకుండా కేంద్ర ప్రభుత్వం మాట తప్పిందని బీఆర్ఎస్ నేత, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ మన్నె క్రిశాంక్ ట్విటర్ వీడియోలో విశ్లేషణాత్మకంగా వివరించారు. విభజన చట్టంలో ఇచ్చిన హామీ మేరకు బైలడిల్లా నుంచి బయ్యారానికి ముడి ఇనుము సరఫరా చేయాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసిందని, కానీ ప్రధాని మోదీ మాత్రం తెలంగాణ వినతిని పట్టించుకోకుండా బైలడిల్లా నుంచి కొరియన్ కంపెనీ పోస్కోకు ముడి ఇనుమును సప్లయ్ చేయాలని 2018 ఏప్రిల్ 25న నిర్ణయించారని వెల్లడించారు. ఈక్రమంలో 2018 సెప్టెంబర్ 20న గుజరాత్ వ్యాపారవేత్త గౌతమ్ ఆదానీ బైలడిల్లాను టేకోవర్ చేశాడని, పోస్కో కంపెనీ, ఆదానీ కంపెనీ కలిసి రూ.37,500 కోట్ల స్టీల్ మిల్ డీల్‌పై సంతకాలు చేశారని తెలిపారు. క్రిశాంక్ ట్వీట్‌ను మెచ్చుకుంటూ మంత్రి కేటీఆర్ రీట్వీట్ చేశారు. మంచి పరిశోధన, గొప్ప విశదీకరణ క్రిశాంక్ అని పొగిడారు. బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని విభజన చట్టంలో ఇచ్చిన హామీని ప్రధాని పట్టించుకోకపోవడం వెనుక అసలు కారణం ఏందో మనకు ఇప్పుడు తెలిసిందని పేర్కొన్నారు.

# తక్షణమే రాష్ట్రాలకు జిఎస్టీ బకాయిలు

**మొదటి పేజీ తరువాయి..**
ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. 49వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం అనంతరం ఆమె ఈ ప్రకటన చేశారు. జూన్ కు సంబంధించి




రూ.16,982 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని నిర్మల చెప్పారు. ప్రస్తుతం కాంపన్సేషన్ ఫండ్‌లో అంత మొత్తం లేకపోయినా కేంద్రం సొంత నిధుల నుంచి ఆ మొత్తం చెల్లించాలని నిర్ణయించామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో వసూలు చేసే సెస్ నుంచి ఆ నిధులను సర్దుబాటు చేయనున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. తాజా నిర్ణయంతో జీఎస్టీ యాక్ట్ 2017 ప్రకారం రాష్ట్రాలకు గత ఐదేళ్లలో బాకీ ఉన్న మొత్తం క్లియర్ అవుతుందని చెప్పారు. ఇకపోతే తాజా సమావేశంలో పెన్సిళ్లు, షార్పనర్లపై ఉన్న 18శాతం జీఎస్టీని 12 శాతానికి తగ్గిస్తున్నట్లు నిర్మల ప్రకటించారు. డ్యూరబుల్ కంటైనర్లకు ఉపయోగించే ట్యాగ్స్ ట్రాకింగ్ డివైజ్‌లపై ప్రస్తుతం ఉన్న 18శాతం పన్నును పూర్తిగా రద్దు చేస్తున్నట్లు చెప్పారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో జరిగిన 49వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశానికి ఏపీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన హాజరుకాగా.. తెలంగాణ మంత్రి హరీష్ రావు హాజరు కాలేదు.

## కునో జాతీయ పార్క్‌కు మరో 12 చీతాలు

**మొదటి పేజీ తరువాయి..**
అక్కడి నుంచి ఈ చీతాలను శ్యోపూర్ జిల్లాలోని కునో జాతీయ పార్కుకు తరలించారు. శనివారం మధ్యాహ్నం మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహన్, కేంద్రమంత్రి భూపేంద్ర యాదవ్ వీటిని కునో నేషనల్



పార్క్‌లో విడుదల చేసారు. ఇందులో ఏడు మగ, అయిదు ఆడ చీతాలున్నాయి. వీటి కోసం కునో పార్కులో పది క్వారంటైన్ ఎన్‌క్లోజర్లను సిద్ధం చేశారు. నిబంధనల ప్రకారం నెల రోజుల పాటు వీటిని క్వారంటైన్‌లో ఉంచనున్నారు.

## 22న ఢిల్లీ మేయర్ ఎన్నిక నిర్వహించండి

**మొదటి పేజీ తరువాయి..**
ఆదేశాన్ని ప్రజాస్వామ్య విజయంగా కేజ్రీవాల్ అభివర్ణించారు. నేను సుప్రీంకోర్టుకు ధన్యవాదాలు చెబుతున్నా. రెండున్నర నెలల తర్వాత ఢిల్లీకి మేయర్ రానున్నారు. ఢిల్లీలో ఎల్జీ, బీజేపీ నిత్యం చట్టవిరుద్ధమైన, రాజ్యాంగ విరుద్ధమైన ఉత్తర్వులు జారీ చేస్తున్నాయని కోర్టులో రుజువైంది' అని కేజ్రీవాల్ ట్వీట్ చేశారు. కాగా ఇప్పటికే మూడు సార్లు మేయర్ ఎన్నిక సమావేశం నిర్వహించగా వాయిదా పడింది. నామినేటెడ్ సభ్యుల ఓటు హక్కు విషయంలో బీజేపీ, ఆప్ ల మధ్య వాగ్వాదం నెలకొనడంతో ఆప్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం తక్షణమే ఎన్నిక జరపాలని ఆదేశాలు జారీ చేసింది. మోజారిటీ ప్రకారం మేయర్ సీటును ఆప్ దక్కించుకోనుంది.

## వేములవాడను విస్మరించిన కెసిఆర్

**మొదటి పేజీ తరువాయి..**
రాజన్నను దర్శించుకోవడానికి భక్తులు భారీగా వస్తున్నా.. ప్రభుత్వం కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయలేదని మండిపడ్డారు. యాదాద్రిని అభివృద్ధి చేసిన కేసీఆర్ వేములవాడను మర్చిపోయారు కానీ.. వేములవాడకు వచ్చిన భక్తులు ఆ శివుడిని, కేసీఆర్ ను మర్చిపోరని అన్నారు.
ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవిత పేరు నాలుగు సార్లు వచ్చినా కేసీఆర్ ఎందుకు నోరు విప్పడం లేదని బండి సంజయ్ ప్రశ్నించారు. వేములవాడకు 10 కోట్లు అడిగినా ఇవ్వడం లేదు.. మరి నీ బిడ్డకు రూ.100 కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు.

# మెదక్ జిల్లాలో లాకప్ డెత్ ఘటన

**మొదటి పేజీ తరువాయి..**
ఉంచిన పోలీసులు అసలు నిందితుడు ఖదీర్ ఖాన్ కాదని అతడిని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆ తర్వాత ఖదీర్ తీవ్ర గాయాలతో అనారోగ్యానికి గురయ్యాడు. కొన్ని రోజులుగా సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఈ నెల 16న మృతి చెందాడు. అయితే పోలీసుల చిత్ర హింస లకే ఖదీర్ ఖాన్ చనిపోయాడని అతడి కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఖదీర్ ఖాన్ భార్య సిద్ధేశ్వరి ఆమె పిల్లలతో కలిసి శుక్రవారం మెదక్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. మెదక్ టౌన్ ఎస్సై రాజశేఖర్, కానిస్టేబుల్ పవన్ కుమార్, ప్రశాంత్ తన భర్తను కొట్టడంతో కిడ్నీలు దెబ్బతిన్నాయని ఆరోపించింది. కారకులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొంది. దీంతో డిజిపి స్పందించి విచారణకు ఆదేశించారు.

# దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**వనదుర్గాదేవికి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు**
**బడ్జెట్‌లో ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయింపు**
**మంత్రి హరీష్ రావు వెల్లడి**





**మెదక్,ఫిబ్రవరి18(ప్రజామంటలు):** రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషిచేస్తున్నదని మంత్రి హరీశ్ రావు అన్నారు. ప్రతిఏడాది బడ్జెట్‌లో ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు. తెలంగాణ అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నదని వెల్లడించారు. మెదక్ జిల్లాలోని ఏడుపాయలలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు వనదుర్గాదేవికి ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలో మహా శివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యా యన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఏడుపాయలకు ప్రతియేటా నిధులు కేటాయిస్తున్నామని వెల్లడించారు. ప్రజలంతా గర్వపడేలా సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో రాష్ట్రం మరింత ముందుకు సాగుతున్నదని తెలిపారు. యాదాద్రిని అద్భుతంగా తీర్చిదిద్దామని, కొండగట్టు అభివృద్ధికి రూ.1000 కోట్లు కేటాయించామన్నారు. వేద పండితులు, బ్రాహ్మణులు, దేవాలయ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషిచేస్తున్నదని చెప్పారు. హిందూధర్మ పరిరక్షణ కోసం ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఏడుపాయలను పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దుతామన్నారు. రాబోయే రోజుల్లో ఏడుపాయలను పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దుతామని మంత్రి హరీష్ రావు హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రాష్ట్రాలకు అదర్శంగా నిలుస్తోం దన్న ఆయన.. రాష్ట్రం ఏర్పడ్డాక ఏడుపాయలకు యేటా నిధులు కేటాయి స్తున్నామని చెప్పారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం మరింత ముందుకు సాగుతోందని, రాష్ట్రంలోని అన్ని దేవాలయాలను తెలంగాణ సర్కార్ అభివృద్ధి చేస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలు గర్వించేట ట్లుగా సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని తెలిపారు. దేవాలయ అభివృద్ధికి కృషిచేస్తున్నామన్న మంత్రి.. వేద పండితులు, బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని చెప్పారు. దేవాలయ ఉద్యోగుల సంక్షేమం కోసం కృషిచేస్తున్నామని మంత్రి హరీష్ రావు అన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్ రెడ్డి, మదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు. వేద పండితుల నడుమ పూర్ణ కుంభంతో మంత్రికి, ఎమ్మెల్యేలకు చైర్మన్ బాలాగౌడ్ స్వాగతం పలికారు.

# భక్తుల రాకతో శ్రీశైలంలో శివరాత్రి శోభ

**మొదటి పేజీ తరువాయి..**
2లక్షల మంది భక్తులు వస్తారని అధికారుల అంచనా వేస్తు న్నారు. 1500 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సాయంత్రం శ్రీశైల పురవీధులలో గజవాహనంపై స్వామిఅమ్మవార్లకు గ్రామోత్సవం జరుగనుంది. శ్రీశైల పుణ్యక్షేత్రం భక్తులతో రద్దీగా మారింది. శివరాత్రి పర్వదినం సందర్భంగా స్వామిదర్శనం చేసుకోవటానికి నల్లమల అటవీ ప్రాంతం నుంచి భారీగా భక్తులు తరలి రావడంతో శ్రీగిరులు భక్తులతో కోలాహలంగా మారాయి. భక్తజనం ఓంకారం నడుమ దేవదేవులకు నందిమండపం, బయలువీరభద్రస్వామి ఆలయం వరకు గ్రామోత్సవం కనుల పండువగా జరిగింది. శ్రీగిరి పురవీధుల్లో పుష్పపల్లకీ సేవ అంగరంగ వైభవంగా జరిగింది. ఆదిదంపతులైన శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల కల్యాణ శోభతో ముస్తాబయ్యారు. ఆలయ ప్రాంగణంలోని అలంకార మండపంలో స్వామి అమ్మవార్లకు అర్చకులు, వేదపండితులు వేదమంత్రోచ్చరణ లతో విశేషపూజలు నిర్వహించారు. అనంతరం వేలాది మంది భక్తజనం నడుమ గ్రామోత్సవానికి తీసుకొచ్చారు. ఉత్సవం ముంగిట మహిళల కోలాటాలు, వేషధార ణలు, డోలు విన్యాసాలు, నందికోళ విన్యాసాలు, బుట్టబొమ్మలు వంటి సాంస్కృతిక కళారూపాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆలయ ప్రాంగణం నుంచి అడుగడుగునా ఉత్సవమూర్తులకు మంగళహారతులు ఇచ్చుకుంటూ పురవీధు ల్లోకి తీసుకువచ్చారు. గంగాధరమండపం వద్ద రంగు రంగుల పుష్పాలు, విద్యుద్దీ పాలంకరణలతో ముస్తాబు చేసిన పుష్ప పల్లకీలో శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను అధిష్టింపజేసి అర్చకులు మంగళహారతులిచ్చారు.

# సంస్కరణ పేరుతో ప్రజాధనం లూటీ

**మొదటి పేజీ తరువాయి..**
పెట్టుబడి పెట్టామని అన్నారు. అనేక తప్పులు చేస్తున్న బీజేపీ ప్రజల ముందు దోషిగా నిలబడాల్సిందేనని వ్యాఖ్యనిం చారు. సంస్కరణల పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు ప్రజల డబ్బులు దోచిపెట్టేందుకే కేంద్రం దుర్మార్గం చేస్తుందని అన్నారు.'కేంద్రం తెచ్చేవి సంస్కరణలు కావు. ప్రజలను పీల్చిపిప్పి చేసే నల్ల విద్యుత్ చట్టాల'ని విరుచుకుపడ్డారు.విద్యుత్ విషయంలో కేంద్రం తప్పుడు విధానాలను అవలంబిస్తుందని ఆరోపించారు. కేంద్ర నిర్ణయం సాధారణ ప్రజల పై తీవ్ర ప్రభావం పడుతుందని వెల్లడించారు.రూ.50 వరకు అమ్ముకోవచ్చంటే ప్రజలను చీకట్లోకి నెట్టి దోపిడీ చేయడమేనని అభిప్రాయపడ్డారు.దేశంలో సొంత బొగ్గువనరులు ఉండగా కేంద్రం విదేశీ బొగ్గు ఎందుకు తెస్తుందని ప్రశ్నించారు.ఆదాని విదేశీ బొగ్గుని బలవంతంగా రాష్ట్రాలకు అమ్మిస్తున్న కేంద్రం విదేశీ బొగ్గు తోనే విద్యుత్ సమస్య ఏర్పడనుందని పేర్కొన్నారు. కేంద్ర ఈ ఆర్ సీ నిర్ణయం ఆదానికే లాభమని అన్నారు. కృత్రిమ విద్యుత్ సంక్షోభం సృష్టించి ఆదానికీ మేలు చేయడమే కేంద్రం లక్ష్యంగా కనిపిస్తుందని ఆరోపించారు.

# వారణాసిలో ప్రత్యేక అభిషేకాలు

**మొదటి పేజీ తరువాయి..**
భక్తులు భారీగా తరలిచ్చి స్వామికి అభిషేకాలు చేపట్టారు. గంగానదిలో స్నానాలు ఆచరించిన భక్తులు వేకువ జామునుంచే అభిషేక పూజల్లో పాల్గొన్నారు. మహాశివరాత్రి వ్రతాచరణను గురించి లింగ పురాణం పేర్కొంటోంది. వ్రత ఉద్యాపన గురించి స్కందపురాణంలో వివరంగా ఉంది. శివరాత్రి నాడు పగలంతా ఉపవాసం, రాత్రిపూట లింగార్చన, జాగరణం చేస్తారు. లింగార్చన తరువాత పార్వతీ,పరమేశ్వరుల కల్యాణం చేయడం కూడా ఓ అలవాటుగా వస్తోంది. ఏడాదికొకసారి వచ్చే మహాశివరాత్రినాడు శివపూజ చేయడం పుణ్యప్రదం. తెలిసైనా, తెలియకైనా కొన్ని నీళ్ళు శివలింగం మీద పోసి మరికొన్ని మారేడు దళాలు ఆ శివలింగంమీద పెడితే భోళాశంకరుడు పరవశించి అలా చేసినవారిని అనుగ్రహించిన కథలు ఎన్నెన్నో మన పురాణాల్లో కనిపిస్తున్నాయి. శివరాత్రినాటి లింగోద్భవ సమయంలో చేసే అభిషేకాలలో కూడా కొన్ని నియమాలు న్నాయి. రాత్రి జాగరణం చేస్తూ నాలుగు జాములలోనూ నాలుగు సార్లు నాలుగు రకాలుగా అభిషేకాలు చేస్తుంటారు. మొదటి జాములో పాలతో అభిషేకించి, పద్మాలతో పూజచేసి పెసర పప్పు, బియ్యం కలిపి పులగం వండి శివుడికి నైవేద్యం పెడ తారు. రుగ్వేద మంత్ర పఠనం జరుపుతారు. రెండో జాములో పెరుగుతో అభిషేకం, తులసీ దళార్చనచేసి, పాయసం నైవేద్యం పెట్టి యజుర్వేద మంత్రాలను చదువుతారు. మూడోజాములో నేతితో అభిషేకించి, మారేడు దళాలతో అర్చించి, నువ్వుల పొడి కలిపిన తిను బండారాలను నివేదిస్తారు. సామవేద మంత్రపఠన చేస్తారు. నాలుగో జాములో తేనెతో అభిషేకంచేసి నల్ల కలువలతో పూజించి అన్నం నివేదిస్తారు. అథర్వణ వేద మంత్రాలను చదువు తారు. ఇలా అభిషేకాలు చేసే శక్తిలేనివారు అభిషేకం చేసేటప్పుడు శివదర్శనం చేసుకున్నా పుణ్యమే నంటారు. నాలుగో జాము ముగిశాక ఉదయంపూట శివుడిని ఊరేగిస్తారు. అందుకే భక్తులు శివరాత్రి రోజు అభిషేకం చేసి జాగారం చేయడం ఆనవాయితీగా వస్తోంది. శివుడు మిగతా దేవతలతో పోలిస్తే సులువుగా అనుగ్రహం ఇస్తాడని నమ్మిక. శివనామంతో సర్వపాపాలు హరించుకుని పోతాయని అంటారు. అందుకే మనదేశంలో అనే శైవాలయాలు ప్రత్యేకతను సంత రించుకున్నాయి. శివుడు లయకారకుడు. శివారాధకులకు మహా శిరాత్రి పర్వదినం. ఉపవాసం ఈ పండగ ప్రత్యేకత. శివుడు భోళా శంకరుడు కావడంతో అడకుండానే వరాలిచ్చే దేవుడుగా ప్రతీతి. శివరాత్రి రోజు ఉపవాసంతో... రాత్రి అభిషేకించి జాగారం చేస్తే ముక్తి లభిస్తుందని ఆర్యోక్తి. అందుకే శివరాత్రి జాగారాలకు ప్రాధాన్యం ఉంది. ఈశాన సంహిత ప్రకారం శివుడు అర్ధరాత్రి సమయంలో తేజోలింగంగా ఆవిర్భవించాడు. అదే లింగోద్భవ కాలం. మహాశివరాత్రి మాఘమాసం కృష్ణపక్షంలో అర్ధరాత్రి ఉండే చతుర్దశి తిథినాడు వస్తుంది. చతుర్దశి తిథి శివుడికి ఎంతో ప్రీతికరమైంది. శివరాత్రి శివుడికి బాగా ఇష్టమైంది కాబట్టి దాన్ని మహాశివరాత్రి అని అంటారు. కాశితో పాటు జ్యోతిర్లింగ క్షేత్రాల్లో ప్రత్యేక పూజలు జరుపు తున్నారు. శివరాత్రి రోజున రాత్రిపూటే శివపూజ జరుగుతుంది. ఇలా శివ ఆరాధన రాత్రిపూట జరగడానికి ఓ కారణం కూడా ఉంది. ఆలయాలకు వెళ్ళి శివదర్శనం చేసుకోలేకపోతే వారికి ఆ ఊరేగింపును పుణ్యం పొందే భాగ్యం కలుగుతుందని అంటారు.

# దేశానికి కెసిఆర్ నాయకత్వం అవసరం

**తెలంగాణ రైతు విధానాలతోనే రక్షణ**
**కెసిఆర్ ప్రధాని అయితేనే దేశానికి మేలు**
**దేశంయావత్తూ కెసిఆర్ నాయకత్వం కోరుకుంటోంది**
**మంత్రి వేముల ప్రశాంతరెడ్డి వెల్లడి**

**నిజామాబాద్,ఫిబ్రవరి18:** కెసిఆర్ అమలు పరుస్తున్న రైతు అనుకూల విధానాల వల్ల వ్యవసాయ రంగంలో తెలంగాణ గణనీయమైన ప్రగతిని సాధిస్తోందని మంత్రి వేముల ప్రశాంత్రెడ్డి అన్నారు.రానున్న రోజుల్లో దేశానికి కెసిఆర్ వంటి నాయకుడు ఎంతో అవసరం అని అన్నారు. కెసిఆర్‌కు ప్రధాని అయ్యే లక్షణాలు ఉన్నాయని, దేశం కూడా ఇదే కోరుకుంటోందని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ గత ఎనిమిదేళ్లుగా ఆ దిశగానే కృషి చేస్తున్నారని అన్నారు. వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంతో వ్యవసాయరంగం గణనీయంగా అభివృద్ధి చెందిం దన్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయరంగం ఎంతో ముందుందన్నారు. రైతుబంధు , రైతుబీమా పథకాలతో రైతుల ఆత్మహత్యలు బాగా తగ్గిపోయినట్లు తెలిపారు. సిఎం కేసిఆర్ నదులను సజీవం చేసి చూపారన్నారు. తెలంగాణలో అమలువుతున్న పథకాలను దేశవ్యాప్తంగా అమలు చేయాలన్న డిమాండ్ పెరుగుతూ వస్తోందని వెల్లడించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో ప్రభుత్వం వ్యవసాయరంగంలో తీసుకున్న చర్యలు సత్ఫలితాలిస్తున్నాయని దేశంలోని అనేక ప్రాంతల వారు చూసి అంటున్నారని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి రైతుబంధు పథకం ద్వార పంటలసాగులో పెట్టుబడికోసం ప్రతిఏటా ఎకరానికి రూ.10వేల చొప్పున ఇప్పటివరకూ 50వేలకోట్లు రైతుల ఖాతాలు జమ చేసినట్టు వివరించారు. రైతుబీమా పథకాలు వ్యవసాయరంగంలో రైతు కుటుంబాలకు ఎంతో ధైర్యాన్ని ఇస్తున్నాయన్నారు.

# జోగులాంబ ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

**మొదటి పేజీ తరువాయి..**
పేర్కొన్నారు. హాశివరాత్రి సందర్భంగా అలంపూర్‌లోని బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయం, జోగులాంబ అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. తెలంగాణలో అన్నిరకాలుగా శాంతియుత వాతావరణం ఉంటే, దేశంలో మాత్రం విపరీత ధోరణితో ఉన్న నాయకత్వం ఉందని, విపరీత ధోరణులను పక్కనపెట్టి, సహృదయంతో ఆలోచించే నాయకత్వం రావాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేశామని కవిత తెలిపారు. తెలంగాణలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు తమకూ అమలుచేయాలని ఇతర రాష్ట్రాల్లో ప్రజలు డిమాండ్ చేస్తున్నారని కవిత పేర్కొన్నారు.
కృష్ణా, తుంగభద్ర నదులు ఉన్నా గతంలో అలంపూర్ ప్రాంతానికి నీరు వచ్చేది కాదని, కానీ ప్రస్తుతం మిషన్ భగీరథ పథకం ద్వారా మారుమూల గ్రామాల్లో సైతం నీటి సదుపాయం కల్పించామన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ ఆర్డీఎస్ ప్రాజెక్టు పాదయాత్ర ద్వారా అలంపూర్ ప్రాంతాన్నంతా కదిలించి ఉద్యమంలో నడిపించారని గుర్తు చేశారు. రైతు పక్షపాతి అయిన సీఎం కేసీఆర్ నాయకత్వంలో తుమ్మిళ్ల లిఫ్ట్, ఆలంపూర్ లిఫ్టులను బాగు చేసుకున్నామని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఒకప్పుడు పాలమూరు ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లేవారని, కానీ ప్రస్తుతం ఇతర రాష్ట్రాల నుండి కూలీలు పాలమూరుకు వచ్చి పనిచేస్తున్నారని కవిత గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అబ్రహం, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, గద్వాల జడ్పీ ఛైర్ పర్సన్ సరిత తిరుపతయ్య, కార్పొరేషన్ ఛైర్మన్లు మేడె రాజీవ్ సాగర్, సాయిచంద్ పాల్గొన్నారు.

## నర్సింగాపూర్‌లోని జలపతి రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ప్రొ. కోదండరాం

**జగిత్యాల ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గడ్డం జలపతి రెడ్డి తన భూమి కోల్పోయి ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగినా నష్ట పరిహారం అందని కారణంగా ఇటీవలే ఇద్దరు కుమార్తెలతో సహా ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. శనివారం



ప్రొ.కోదండరాం నర్సింగాపూర్ లోని జలపతి రెడ్డి కుటుంబాన్ని కలిసి పరామర్శించారు.

వివరాలు అడిగి తెలుసుకున్నారు. చట్టబద్దంగా తగు న్యాయం కోసం కలిసి పోరాటం చేద్దామని హామీ ఇచ్చారు.

# వేములవాడలో పట్టువస్త్రాలు సమర్పించిన ఇంద్రకరణ్ రెడ్డి

**మొదటి పేజీ తరువాయి..**
శ్రీ పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీ నరసింహ ఆలయంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దంపతులు మహాభిషేకం నిర్వహిం చారు. ఆలయ అధికారులు, అర్చకులు వారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య మహాభిషేకం చేశారు. అనంతరం వారికి వేదా శీర్వచనం అందించారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారితోపాటు జనగామ ఎమ్మెల్యే ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి దంపతులు కూడా ప్రత్యేక పూజలు చేశారు. మహా శివరాత్రి పండుగ సందర్భంగా నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం రామలింగాలగూడెం శ్రీ మహాదేవ మార్కండేయ స్వామి ఆలయంలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఇక మహబూబాబాద్‌లోని భద్రకాళీ సమేత కురవి శ్రీవీరభద్రస్వామి ఆలయంలో రుద్రాభిషేకాలు నిర్వహిస్తున్నారు. హనుమకొండ జిల్లాలోని మడికొండలో ఉన్న మెట్టుగుట్ట క్షేత్రంలో, రుద్రేశ్వర వేయి స్తంభాల ఆలయం, ఐనవోలు మల్లికార్జున స్వామివారి క్షేత్రంలో శివపార్వతులకు కల్యాణం నిర్వహిస్తున్నారు. జనగామ జిల్లాలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉన్నది. భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర ఆలయంలో ముక్తీశ్వరస్వామి వారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ములుగులోని రామప్ప శ్రీ రామలింగేశ్వరస్వామి దర్శనానికి భక్తులు బారులుతీరారు. జగిత్యాల జిల్లాలోని సారంగాపూర్ మండలం దుబ్బరాజన్న ఆలయానికి భక్తులు పోటెత్తారు. నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టు ఆలయంలో స్వామివారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకుంటున్నారు.



# అంగరంగ వైభవంగా శివ-పార్వతుల కళ్యాణం

**వేలేరు ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామ పరిధిలోని శ్రీ గట్టు మల్లిఖార్జున స్వామీ, మండలకేంద్రం వేలేరులోని రుద్రరామేశ్వరాలయం, కమ్మరిపేట్ లోని కోటిలింగాల గుడులలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివ-పార్వతుల కళ్యాణం ఆలయాల అర్చకులు ఘణంగా నిర్వహించారు. శ్రీ గట్టు మల్లిఖార్జున స్వామీ ఆలయంలో జరిగిన భ్రమరాంబిక కేతకి సమేత కళ్యాణానికి మల్లికుదుర్ల గ్రామ పాలకవర్గం తరపున సర్పంచ్ గోదల రాజిరెడ్డి దంపతులు



స్వామీ వారికి కోలాటాల నృత్యాలు, డప్పు చప్పుళ్ళు,డిజె సౌండ్లతో, అంగరంగ వైభవంగా తలంబ్రాలు, పట్టువస్త్రాలు, సమర్పించారు. మండలంలోని ఆలయాలు భక్తుల శివనామస్మరణతో మార్మోగాయి. అంగరంగ వైభవంగా శివ-పార్వతుల కళ్యాణం జరిపించారు. ఈ కార్యక్రమంలో మల్లికుదుర్ల ఎంపీటీసీ వేంకటేశ్వర్లు, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ పేరబోయిన రవి యాదవ్, పాలక వర్గసభ్యులు, ఆలయ కమిటీ, అర్చకులు, అధికారులు భక్తులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** జగిత్యాల పావని కంటి ఆసుపత్రిలో ఆపి రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 9



మంది నిరుపేదలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ, కో ఆప్షన్ రియాజ్ మామ, నాయకులు సమిండ్ల శ్రీనివాస్, ఎంపీటీసీ శ్రీనివాస్, గంగాధర్, సాయి, ఆసుపత్రి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సారంగాపూర్ మండల పెంబట్ల కోనాపూర్ దుబ్బ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, రాధిక దంపతులు.

## ఎల్కతుర్తి మండలం సూరారంలో సింగరాయ విశ్వేశ్వరస్వామి ఆలయంలో శివ కళ్యాణం


**ఎల్కతుర్తి ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** సూరారం గ్రామంలో సింగరాయ విశ్వేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ చైర్మన్ బచ్చు రాజేశ్వర్ రావు కొంగు బంగారమై కోరుకున్న కోరికలు తీర్చే సింగరాయ విశ్వేశ్వర స్వామి



ఆలయానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ సర్పంచ్ సాంబమూర్తి గౌడ్, తంగేడ మహేందర్, పిట్టల మహేందర్, గుండేటి సతీష్, భాష బోయిన కొమురయ్య, రవీందర్, రాజేశ్వరరావు, పులింటి శ్రీనివాస్, కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గారం సాంబశివుడిని దర్శించుకొన్న కొప్పుల దంపతులు

**బుగ్గారం ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** బుగ్గారం శివారులో స్వయంభుగా వెలిసిన శ్రీ సాంబశివుడిని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



దంపతులు దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట బుగ్గారం మండల జడ్పిటిసి బాదినేని రాజేందర్, డీసీఎంఎస్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, వైస్ ఎంపీపీ జోగినిపెల్లి సుచెందర్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గాలిపెల్లి మహేష్, మండల కోఆప్షన్ సభ్యులు రహమాన్, మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు కట్ట రాజేందర్, విద్యా కమిటీ చైర్మన్ మూల శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సి.ఐ. ఆరిఫ్. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

# ధర్మపురిలో వైభవంగా శివరాత్రి వేడుకలు

- మిన్నంటిన భక్త్యావేశాలు

(రామ కిష్టయ్య సంగన భట్ల)

**ధర్మపురి ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** దక్షిణకాశిగా, హరిహర క్షేత్రంగా, రాష్ట్రంలో మిగుల ప్రాచుర్యం పొందిన సనాతన సాంప్రదాయాల సిరియైన పవిత్ర గోదావరి నదీ తీరస తీర్థమైన ధర్మపురి క్షేత్రంలో మహా శివ రాత్రి ఉత్సవ వేడుకలు అత్యంత వైభవోపేతంగా జరిగాయి. మున్నెన్నడూ లేని విధంగా, పర్వదిన సందర్భంగా శనివారం సుదూర ప్రాంతాలనుండి ఏతెంచిన అశేష భక్తజన సందోహంతో, సనాతన క్షేత్రం అపర కైలాస పురియై అలరారింది. రాష్ట్రం లోని సుదూర ప్రాంతాలనుండి తరతరాల వారసత్వ ఆచరణలో భాగంగా, కైలాస నాథుని దర్శనార్థం ప్రత్యేక ప్రయివేటు వాహనాలలో, ఆదివారం రాత్రి నుండే క్షేత్రానికి చేరుకున్న భక్తులు, యాత్రికులు శని వారం ఉదయాత్పూర్వం నుండి పవిత్ర గోదావరిలో మంగళ స్నానాలు ఆచరించారు. శ్రీరామలింగే శ్వర, అక్కపెల్లి రాజేశ్వర, మార్కండేయ, గౌతమేశ్వ రాలయాలలో మరియు శివ పంచాయతనాల ముందు దైవదర్శనార్థం బారులుతీరి వేచి ఉండి భక్తి శ్రద్ధలతో అభయంకరుడు, అభిషేక ప్రియుడైన శంకరునికి ప్రత్యేక పూజలొనరించారు. త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడు స్థాపించిన రామలింగేశ్వరునికి ఉదయాత్పూర్వంనుండే మహన్యాస పూర్వక ఏకా దశ రుద్రాభిషేకం, సకృతావర్తన, సహస్ర నామార్చన, అష్టోత్తర, అన్న పూజాది ప్రత్యేక కార్యక్రమాలనుదేవస్థాన పునరుద్ధరణ కమిటీ పర్యవేక్షణలో విధివిదానంగా నిర్వహించారు. దేవస్థానం ఎసి, ఈఓ శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో, దేవస్థానం వేద పండితులు బొజ్జా రమేశ్ శర్మ, ముత్యాల శర్మ, ఆలయ అర్చకులు దేవళ్ళ విశ్వనాథశర్మ, పాలెపు ప్రవీణ్ శర్మ, స్థానిక వేదపండితులచే శ్రీరామ లింగే శ్వరాలయంలో సామూహక రుద్రాభి షేకాలు, మంత్రపుష్ప నీరాజనాది అర్చనలు, విధివిధాన పూజలు గావించారు. అత్యధిక సంఖ్యలో ముత్తయి దువలు శివాలయంలో ప్రత్యేక చండి ప్రదక్షిణలు ఆచరించారు. మండలంలో పలు గ్రామాలలో ఉత్స వాలు నిర్వహించిన కారణంగా, తగిన సంఖ్యలో లేక, పోలీసుల సహకారం కొరవడి, ఒకదశలో రద్దీ క్రమబద్ధీకరణ దేవస్థానం సిబ్బందికి తలకు మించిన భారంగా మారింది. క్షేత్ర సమీపస్థ అక్కపెల్లి రాజేశ్వర స్వామి ఆలయంలో దేవస్థానంలో అర్చకులు ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేద పండితుల ఆధ్వర్యంలో, ప్రత్యేక పూజాది క్రతువులు నిర్వ హించారు. పండితులు శివ మహాత్మ్యలను వివరించారు. రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్, డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జెడ్పీటీసీ అరుణ రాజేందర్, ధర్మపురి మున్సిపల్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు సంగి సత్తమ్మ, రామయ్య, ఎంపీపీ చిట్టిబాబు, వైస్ ఎంపీపీ మహిపాల్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ శ్యాంసుందర్, ధర్మపురి దేవస్థానం మాజీ చైర్మన్లు దినేశ్ శర్మ, అక్కనపెల్లి రాజేందర్, అక్కపెల్లి మాజీ చైర్మన్ రాపర్తి నర్సయ్య, సుధవేని నర్సాగౌడ్, ఆనంద్, శ్యామ్ సుందర్, నాయకులు తదితరులు ప్రత్యేక పూజాదులలో పాల్గొన్నారు. స్థానిక పురపాలక సంఘం చైర్ పర్సన్ సత్తమ్మ, వైస్ రామయ్య, కౌన్సిలర్లు, కమిషనర్, మేనేజర్ ఆధ్వర్యంలో భక్తులకు త్రాగునీటి, విద్యుత్ సౌక ర్యాలు ఏర్పాటు చేయగా, ఆర్యవైశ్య, వర్తక సంఘం అధ్యక్షులు మురికి శ్రీనివాస్, చౌడారపు సతీష్, జక్కు రవీందర్, రాజేందర్, శంకరయ్యల నేతృత్వంలో, మున్సిపల్ కార్యాలయ నంది విగ్రహ కూడలి నుండి రాజేశ్వరాలయానికి వాహనాలను ఉచితంగా ఏర్పాటు చేసి, ప్రయాణ సౌకర్యాలు కల్పించి, ప్రశంసాపాత్రులైనారు. గోదావరీ తీరస్థ మార్కండేయ మందిరాన పద్మశాలి సేవాసంఘం ఆధ్వర్యంలో బిల్వపత్ర, ప్రత్యేక పూజలొనరించారు. ఊహించని రద్దీ పెరిగి, దేవాలయ రోడు భక్తులతో నిండి, పోలీసుల కొరతతో రద్దీ క్రమబద్ధీకరణ కష్ట సాధ్యమైంది. ధర్మపురి సిఐ కోటేశ్వర్, ఎస్ఐ కిరణ్, సిబ్బంది బందోబస్తు చర్యలు చేపట్టారు.

### అపర కైలాస పురియై అలరారిన ధర్మపురి

దక్షిణ కాశిగా, హరిహర క్షేత్రంగా, నవనారసింహ క్షేత్రాలలో



నొకటిగా, గంభీర గౌతమీ తటమున వెలసి, వరదాయిగా, భక్తి ముక్తి ప్రదాయినిగా, నిత్య భక్తజన సందడితో అలరారుతున్న ధర్మపురి క్షేత్రం, శివరాత్రి ఉత్సవ వేడుకల సందర్భంగా, అపర కైలాస పురియై అలరారింది. రాష్ట్రంలోని మారుమూలల నుండేగాక, రాష్ట్రేతర సుదూర ప్రాంతాల నుండి సనాతన వారసత్వ ఆచారంలో భాగంగా దైవ దర్శ నాభిలాషులై ఏతెంచిన భక్తజన బృందగానాలు, భగవన్నామ స్మరణలు, జయజయధ్వనాలు, మంగళవా ద్యాలు, విధివిధాన వేదోక్త పూజలు, భక్తి సంగీతాలు మమేకమై క్షేత్రంలో భక్తి పారవశ్యం అంబరాన్ని చుంబించింది. పిల్లాపాపలతో, నెత్తిన మూటాముల్లెలతో, పవిత్ర గోదావరి స్నానాలాచరించి, దర్శనాలు చేసుకుని, తమ మొక్కులు చెల్లించడానికి ఒక రోజు ముందు రాత్రినుండే ఏతెంచిన భక్తుల, యాత్రికులతో శుక్రవారం ప్రాచీన క్షేత్రం అశేష జన సంద్రమైంది. సెలవు దినాన్ని పురస్కరించుకుని క్షేత్రానికి అరుదెంచిన భక్తుల వెల్లువ పుష్కరాల సమయాన్ని తలపించింది. ప్రధాన రహదారి నిండి పోయి రాక పోకలు స్థంభించిన వేళ, క్యూలైన్లను శివాలయం వైపుకు మళ్ళించే చర్యలు చేపట్టడం శక్తికి మించిన భారమైంది. రద్దీని క్రమబద్ధీకరించడంలో తీవ్ర వైఫల్యం నెలకొంది.

### వివిధ ఆలయాలలో శివరాత్రి వేడుకలు:

ధర్మపురి క్షేత్రంలోగల పౌరాణిక, ఐతిహాసిక, చారిత్రక ప్రాధాన్యతను సంతరించుకున్న శ్రీరామ లింగేశ్వరాలయం, క్షేత్రస్థ మార్కండేయ మందిరం. శివారులోగల అక్కపెల్లి రాజేశ్వరాలయంలతోపాటు మహా శివరాత్రి సందర్భంగా మండలం లోని వివిధ ఆలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రామలింగేశ్వరాలయంలో, ఉదయం 6 గంటలనుండి సాయంత్రం 6 గంటల వరకు భక్తుల అభిషేకం, రాత్రి 10 గంటల వరకు మహా లింగార్చన, మహన్యాస పూర్వక రుద్రాభిషేకాది పూజలు సాంప్ర దాయరీతిలో వేదపండితులచే నిశిపూజలు దేవ స్థానం ఎసి,ఈఓ శ్రీనివాస్, నేతృత్వంలో నిర్వహించారు. ధర్మపురి క్షేత్ర సమీపస్థ శ్రీఅక్కపెల్లి రాజేశ్వర దేవస్థానంలో, ఉత్సవ కమిటీ చైర్మన్ రాజేంద్ర ప్రసాద్ నేతృత్వంలో వేదోక్త రీతిలో ఉదయం 9:00



గంటలకు వేద పండితులు మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, మద్యాహ్నం 12 గంటలకు మహామృత్యుంజయ జపం, సాయంత్రం 6గంటలకు శివకళ్యాణం, రాత్రి 9 గంటలకు భజనలు నిర్వహించారు. మార్కండేయ మందిరంలో క్షీరాభిషేకం, బిల్వపత్రాది ప్రత్యేక పూజలు పద్మశాలి సేవాసంఘం ఆధ్వర్యంలో జరిపారు. మండలంలోని నేరెళ్ళగ్రామ సమీపాన దట్టమైన అటనీ క్షేత్రంలోగల సాంబశివుని దేవాలయంలో శివరాత్రి సందర్భంగా వేదవిదులు భక్తజన సమక్షంలో రుద్రాభిషేకం అనంతరం కల్యాణం జరిపించారు. ప్రత్యేక కార్యక్ర మాలు నిర్వహించారు. అలాగే నేరేళ్ళ గ్రామంలోని రాజరాజేశ్వరాలయంలో పూజలు గావించారు. జైనాలో రుద్రాభిషేకాలు నిర్వహించారు.

### వివిధ ఆలయాలలో మంత్రి ఈశ్వర్ పూజలు:

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని, ధర్మపురి నియోజకవర్గంలోని పలు శివాలయాలను రాష్ట్ర మంత్రి, ధర్మపురి శాసనసభ్యుడు చొప్పుల ఈశ్వర్ సతీ స్నేహలతతో కలసి సందర్శించారు. ధర్మపురి నియో జకవర్గంలోని పలు గ్రామాలలో శివాలయాలలో పూజలలో పాల్గొన్న అనంతరం ధర్మపురికి విచ్చేసి, ప్రధానంగా అత్యంత ప్రాచీనమైన, మహి మాన్వితమైన అక్కపెల్లి రాజేశ్వరాలయంలో ఆయన ప్రత్యేక పర్వదిన పూజోత్సవాలలో పాల్గొన్నారు. ఆర్చకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు మంత్రికి సాంప్రదాయ స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం ఘనంగా సత్కరించారు. అనంతరం నేరేళ్ళ సాంబశివాలయంలో పూజలు నిర్వహిం చారు.

### దేవస్థానం పక్షాన పట్టువస్త్రాల సమర్పణ:

ధర్మపురి క్షేత్రస్థ శ్రీరామలింగేశ్వరాలయంలో శివ రాత్రి సందర్భంగా నిర్వహించిన శివపార్వతుల కళ్యాణానికి దేవస్థానం పక్షాన ఈఓ సంకటాల శ్రీని వాస్ పట్టువస్త్రాలు సమర్పించారు. దేవస్థానం ఉప ప్రధానార్చకులు శ్రీనివాసాచార్య ముఖ్య ఆర్చకులు శ్రీనివాసాచార్య సూపరింటెండెంట్ కిరణ్, అలువాల శ్రీనివాస్ సిబ్బంది మేళతాళాలతో వెళ్ళి, అర్చక పురోహితులు ప్రవీణ్, విశ్వనాథ శర్మలకు పట్టు వస్త్రాలు అందజేశారు.

## వరసిద్ధి లింగేశ్వర స్వామిని దర్శించుకున్న లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదే రఘునాథ్ రెడ్డి

**చిగురుమామిడి ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** కోహెడ మండలం గొట్లమిట్ట గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ వరసిద్ధి లింగేశ్వర స్వామి ని దర్శించుకున్న లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదే రఘునాథరెడ్డి శనివారం రోజున ఉదయం గొట్లమెట్ల గ్రామంలోని కాకతీయుల కాలం నుండి పూర్వం 500 సంవత్సరాలనాటి శివాలయంలో ఇందుర్తి గ్రామ సర్పంచ్ అందేస్వరూప, రైతు సంఘం మండల అధ్యక్షులు కాంతాల శ్రీనివాస్ రెడ్డితో కలిసి శివాలయంలో శివుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి అనంతరం రఘునాథరెడ్డి మాట్లాడుతూ.... ముందుగా హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ దేవాలయానికి ఆహ్వానించిన దేవస్థాన కమిటీకి గ్రామ సర్పంచ్ కు ప్రజలకు ధన్యవాదాలు శివుని కృపతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ ప్రాచీన దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారంతోపాటు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు ఇటు కరీంనగర్ జిల్లా సిద్దిపేట జిల్లా నుండి భక్తులు పెద్ద ఎత్తున కోరిన కోరికలు తీర్చే శ్రీ వరసిద్ధి లింగేశ్వర స్వామిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు చింతల పల్లి ప్రతాపరెడ్డి గోట్లమిట్ట గ్రామ సర్పంచ్ చంద్రయ్య, నారాయణపూర్ సర్పంచ్ కనుకయ్య, దేవస్థాన కమిటీ సభ్యులు రాజిరెడ్డిచారి లు కలిసి రఘునాథ్ రెడ్డి కి స్వామివారి కండువతో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇందుర్తి గ్రామ సర్పంచ్ అందే స్వరూప, రైతు





సంఘం మండల కన్వీనర్, కాంతాల శ్రీనివాస్ రెడ్డి, దుంబాల కిరణ్, సొన్నాయిల భరత్, సుధగోని శ్రీనివాస్, అందే సురేష్, సంతోష్, శ్రీధర్, ప్రశాంత్ తదితరులున్నారు.

## శ్రీ హనుమత్ రామనాథ స్వామి సహిత శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో "మహాశివరాత్రి ఉత్సవాలు"

**జనగామ ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని శ్రీరాంనగర్ కాలనీ, మూలబావి లో నెలకొని ఉన్న శ్రీ హనుమత్ రామనాథ స్వామి సహిత శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో అత్యంత వైభవోపేతంగా శ్రీ మహా శివరాత్రి వేడుకలు నిర్వహించారు. దేవాలయంలో వెలసిన శ్రీ పర్వతవర్ధినీ సమేత రామనాథ స్వామి వారికి ఉదయం ప్రాతఃకాల సుప్రభాత సేవతో మొదలుకొని విశేషంగా రుద్రాభి షేకాలు నిర్వహించారు. సాయంకాలం దేవాలయ ప్రాంగణంలో పద్మనయన కూచిపూడి కళాక్షేత్రం వారు కూచిపూడి నృత్యప్రదర్శనలతో అలరించారు. రాత్రి 9గంటలకు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిపారు. తదనంతరం భజనలు, కీర్తనలు, పారాయణాల నడుమ సామూహిక మహాన్యాస పూర్వక రుద్రాభి షేకం నిర్వహించారు. రాత్రి లింగోద్భవ దర్శనం, అభి షేకాలు నిర్వహించారు. రాత్రంతా భక్తులు దేవాలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక కార్యక్రమాల నడుమ జాగరణ జరిపారు. ఈ పూజా కార్యక్రమాలను జ్యోతిష్య మహర్షి డాక్టర్ మోహనకృష్ణ భార్గవ నిర్వహణలో వారి శిష్యబృందం సమన్వయంతో జరుపగా దేవాలయ కమీటీ గౌరవాధ్యక్షులు గజ్జెల నర్సిరెడ్డి, అధ్యక్షులు జక్కా నర్సిరెడ్డి, ప్రధానకార్యదర్శి కందాడి మల్లారెడ్డి మరియు దేవాలయ నిర్మాణ దాత పాశం శ్రీశైలం, యెలసాని కృష్ణమూర్తి, రాంబాబు, కుర్రేముల సత్యనారాయణ, రాంప్రసాదర్, కళ్లెం నాగరాజు రెడ్డి, జక్కా ఉపేందర్ రెడ్డి, హనుమా రెడ్డి, ఉమాకర్,



రవి రెడ్డి తదితర కమిటీ సభ్యులు, మహిళా భక్తబృందం, యువ భక్త బృందం, భక్తులు భారీ సంఖ్యలో పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. తదనంతరం పండితులు మహాదాశీర్వచనంతో భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ గ్రామ శాఖ సమావేశం

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** భారత కమ్యూనిస్టు పార్టీ గ్రామ శాఖ సమావేశం నిమ్మల మనోహర్ అధ్యక్షతన జరిగింది. ఎల్కతుర్తి మండలం గోపాల్ పూర్ గ్రామ శాఖ భారత కమ్యూనిస్టు పార్టీ ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్ హాజరై సమావేశాన్ని నిర్దేశించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తానని డబుల్ బెడ్ రూములు కట్టిస్తానని దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని కేజీ టు పీజీ విద్య ఉచితంగా అందిస్తానని అనేక



వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పటివరకు ఈ హామీలు నెరవేర్చలేదని ఆయన డిమాండ్ చేశారు. శాఖ నిర్మాణ మహాసభల్లో శాఖ కార్యదర్శిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా, సూర మొగిలి సహాయ కార్యదర్శిగా, కర్రె రాజు, జూపాక రవీందర్ గ్రామ కార్యవర్గ సభ్యులుగా మరో 18 మందిని ఎన్నుకున్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తిని 24 గంటల్లో వెతికి పట్టుకున్న ఎల్కతుర్తి ఎస్.ఐ. జె. పరమేష్

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** మండలంలోని ముద్రవేయున శివ అనే వ్యక్తి మతిస్థిమితం లేక బుధవారం రాత్రి పది గంటలకు ఇంటి నుండి బయలుదేరి వెళ్ళినాడు ఇతని కొరకు రాత్రి పగలు మొత్తం వెతికిన ఎక్కడ కనిపించనిచో కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చి సహాయం కోరగా 24 గంటల వ్యవధిలోనే కరీంనగర్ వేములవాడ మధ్యలో కనిపించినట్టు తెలుసుకొని వెంటనే పోలీసు యంత్రాంగం ద్వారా 24 గంటల లోపు అతని వాళ్ళ కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగినది ఇందుకుగాను కుటుంబ సభ్యులు



ఆనందంతో ఎస్సై జక్కుల పరమేశు ను శాలువతో సత్కరించడం జరిగినది. ఇలాంటి ఎస్.ఐ. మా మండలంలో ఉన్నందుకు సంతోషంతో గ్రామ ప్రజలందరూ ఆనందం వ్యక్తం చేశారు.

# దేశ వ్యతిరేక బిబిసి విపక్షాలకు ముద్దు!

దేశాన్ని ఒక్కతాటిపైకి తెచ్చు ప్రయత్నాలను విపక్షాలు జీర్ణించుకోవడం లేదు. గుజరాత్ అల్లర్లలో మోడీ పాత్ర ఉందన్న బిబిసి డాక్యుమెంటరీ వీరికి ఇప్పుడు ప్రధాన అంశంగా మారింది. దీనిపై ఉన్న మక్కువ మన కాశ్మీర్‌పైనా లేదా అక్కడి ప్రజల జీవితాలపైనా కానరావడం లేదు. బిబిసి డాక్యుమెంటరీని పట్టుకుని విమర్శలకు పదదను పెడుతున్న వారు కాశ్మీర్ ఫైల్స్ సినిమాతో కూడా నిజాలను గుర్తించాలి. దానిపైనా చర్చకు పట్టుబట్టాలి. కానీ దానిని విమర్శిస్తూ..బిబిసిని మాత్రమే నమ్మడంలో రాజకీయ స్వార్థం ఎంతగా ఉందో గుర్తించాలి. ఇలాంటి వారికి మనదేశంపై ప్రేమ ఉండదు. కాశ్మీర్‌కు ప్రత్యేకతను పునరుద్దరిస్తామని ఇటీవల రాహుల్ తన జోడోయాత్ర ముగింపు సభలో హామీ ఇచ్చారు. మాజీ ముఖ్యమంత్రులుగా అధికారం వెలగబెట్టి అక్కడి ప్రజల ఊచకోతలకు పరోక్షంగా మద్దతు ఇచ్చిన ఫరూక్ అబ్దుల్లాల,మహబూబా ముఫ్తీలకు కూడా ఇప్పుడు నిద్ర పట్టడం లేదు.అక్కడి హిందువులు ఊచకోతకు గురయినా,మతమార్పిళ్లకు గురయినా, పాక్ దాడులకు తెగించినా వారికి పట్టడం లేదు. వారికి కావలసిందల్లా అక్కడ అధికారంలో ఉండడమే. అందుకోసం ఏ గగడ్డయినా తింటారని గుర్తించాలి. అక్కడ పరిస్థితులను ఇప్పుడు వారు జీర్ణించుకోవడం లేదు. ప్రజలు స్వేచ్ఛగా జీవించడం వారికి నచ్చడం లేదు. కాశ్మీర్ మళ్లీ ప్రశాంతంగా ఉండడం వారికి ఇష్టం లేదు. అందుకే తమ రాజకీయ స్వలాభం కోసం కాశ్మీర్‌లో కుట్రల రాజకీయం చేస్తున్నారు. పాక్‌కు వంతపాడుతూ ప్రకటనలు చేస్తూ ప్రజలను గందరగోళంలోకి నెడుతున్నారు. ఆక్రమిత కాశ్మీర్‌పైనా, పాక్ దురగాతాలపైనా వారు మాట్లాడడం లేదు. కాశ్మీర్ సహా దేశంలోని ఏ ప్రాంతం అయినా ప్రశాంతంగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. కశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు తరవాత పరిణామాలు దారికొస్తున్న వేళ.. విపక్షాలు ఇంకా అనేకానేక విమర్శలతో ప్రభుత్వాన్ని తిట్టిపోసే పనిలో పడ్డారు. నేరుగా 370 రద్దుపై వాదించకుండా అక్కడ ఆంక్షలపై మండిపడుతున్నారు. నిజానికి ఏడున్నర దశాబ్దాలుగా భారత్‌లో అంతర్భాగంగా లేని ఓ ప్రాంతాన్ని దారికి తెచ్చుకునే క్రమంలో కేంద్రం సాహసోపేత నిర్ణయం తీసుకున్న తీరు అభినందనీయం. మాజీ ముఖ్యమంత్రులు మెహబూబా ముఫ్తీ, అబ్దుల్లాల మోదీ ప్రభుత్వంపై ఇప్పుడు విరుచుకు పడుతున్నారు. కశ్మీర్‌లో ఉగ్రవాదం పతాక స్థాయిలో ఉన్నకాలంలో ఎన్నికలు బహిష్కరిం చాలంటూ ఉగ్రవాద సంస్థలు, వేర్పాటువాదులు పిలుపునిస్తూ వచ్చారు. వారికి అక్కడి పార్టీలు వత్తాసు పలుకుతూ వచ్చాయి. 2008లో ఎన్నికల బహిష్కరణకు వేర్పాటు వాదులు పిలుపునిచ్చారు. ప్రతి ఎన్నికప్పుడు, పోలింగ్ పెరిగినప్పుడు కశ్మీర్ భారత్ అంతర్భాగంగా కొనసాగాలని ప్రయత్నాలు సాగాయి. కశ్మీర్‌ను భారత్ అన్యాయంగా ఆక్రమించుకుందనీ, నిషేధిత జమాతే ఇస్లామియాకు అనుకూలంగా మహబూబా ముఫ్తీ మాట్లాడారు. ఇవి కాదనలేని సత్యాలు. అలాగే తమ జోలికి వస్తే ఖబర్దార్ అని పలు మార్లు కేంద్రాన్ని హెచ్చరించారు. 370 రద్దుకు




వ్యతిరేకంగా మాట్లాడం కూడా నేరమే. ఇంతకాలం కశ్మీర్‌ను గుప్పిట్లో పెట్టుకున్న అబ్దుల్లాలు,ముఫ్తీల కారణంగా అక్కడ సామాన్యులకు బతుకు భారమైంది. ఉగ్రవాదుల కు స్వరగధామం అయ్యింది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాద మూకలు, వేర్పాటువాదులు ఆ రాష్ట్రాన్ని కల్లోల కాసారంగా మార్చేసిన తరుణంలో కూడా లోపాయకారి సహకారం అక్కడి పాలకుల నుంచి అందింద నడంలో సందేహం లేదు. కశ్మీరీలంతా ఢిల్లీమీద ఆగ్రహంతో రోడ్లమీదకు వచ్చినప్పుడల్లా వారిపక్షాన వాదిస్తున్నట్టు కనిపిస్తూనే వేర్పాటువాదుల బలం చేకూరేలాల చేశారు. వారు తమ రాజకీయ ప్రయోజనాల కోసమే ఇదంతా చేసారనడంలో సందేహం లేదు. భారత రాజ్యాంగాన్నీ, ప్రజాస్వామ్యాన్నీ నమ్మి ఏనాడూ గట్టిగా పోరాడలేదు. కేంద్రప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో కశ్మీర్‌ను మరింత స్వేచ్ఛగా భారత్‌లో ఉండేలా చేస్తున్న తీరు ఇలాంటి వారికి నచ్చకపోవచ్చు. అక్కడి ప్రజలు ఇంతకాలం స్వేచ్ఛ లేకుండా అనుభవించిన రాక్షసకాండను మరిచిపోతు న్నారు. రాజకీయంగా తమకు ఏది లబ్ది చేకూరుస్తుందో అదే విధానం అవలంబించడం కాశ్మీర్‌లో అధికారం అనుభవించిన వారికి, కాంగ్రెస్‌కు బాగా అలవాటు అయ్యింది. అందుకే ఏ చిన్న అవకావం వచ్చినా దానిని పెద్దగా చేయడం అలవాటు చేసుకున్నారు. గోద్రా గఉరించి మాట్లాడుతున్న వారు కరసేవకుల ఊచకోత గురించి మాట్లాడరు. కాశ్మీర్‌లో రాక్షసకాంగ గురించి మాట్లారు. బిబిసి వారు ఈ రెంటిపైనా ఎందుకు డాక్యమెంటరీ తీయలేదో మాట్లాడరు. ఇదంతా మోడీకి వ్యతిరేకంగా చేస్తున్న కుట్రగానే చూడాలి. అలాగని మనమంతా మోడీకి మద్దతు పలకాల్సిన పనిలేదు. కానీ బిబిసి వ్యవసహరిస్తున్న తీరు ఇప్పుడు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పుడే అంటే..మరో ఏడాదిలో ఎన్నికలు జరుగాల్సి ఉన్న తరుణంలో బిబిసి డాక్యుమెంటరీ రావడమే అనుమానంగా ఉంది. కాశ్మీర్ ఫైల్స్ తరహాలో కాశ్మీర్‌లో బిబిసి కూడా అక్కడి హిందువుల ఊచకోతల గురించి మాట్లాడివుంటే దాని నిజాయితీ పై నమ్మకం ఉండేది. బ్రిటన్ మీడియా సంస్థ బీబీసీ ఖాతా పుస్తకాల్లో అవకతవకలు బయటపడ్డాయని ఆదాయ పన్ను శాఖ ప్రకటించింది. గుజరాత్ అల్లర్లకు మోదీయే బాధ్యుడంటూ బీబీసీ డాక్యుమెంటరీ ప్రసారం చేసిన కొద్ది రోజులకే ఢిల్లీ, ముంబైల్లోని బీబీసీ కార్యాలయాలపై ఐటీ శాఖ దాడులు చేసి, ఫిబ్రవరి 14 నుంచి మూడు రోజుల పాటు సోదాలు నిర్వహించింది. దీనిపై దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తిన నేపథ్యంలో ఆదాయ పన్ను అధికారులు శుక్రవారం వివరణ ఇచ్చారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. బీబీసీ భారతీయ అనుబంధ సంస్థలు వెల్లడించిన నామమాత్రపు ఆదాయాలు, లాభాలకు దేశంలో ఆ సంస్థ నిర్వహిస్తున్న భారీ కార్యకలాపాలకు మధ్య పొంతన లేదని ఐటీ అధికారులు గుర్తించినట్లు చెప్పారు. ఇందుకు సంబంధించి అనేక ఆధారాలు సేకరించినట్లు వెల్లడించారు. ఉద్యోగుల వాంగ్మూలం, డిజిటల్ ఫైళ్లు, ఇతర పత్రాలను అధ్యయనం చేస్తున్నామని చెప్పారు. భారతదేశంలో ఇంగ్లిష్, హిందీ సహా పలు భారతీయ భాషల్లో కంటెంట్ రూపొందిస్తున్న బీబీసీ తన అనుబంధ సంస్థలకు భారత దేశం నుంచి వచ్చిన ఆదాయాన్ని పూర్తిగా వెల్లడించకుండా దాచి పెడుతోంది.

ఈ విషయమై తమకు ఆధారాలు దొరికాయని ఐటి అధికారులు తెలిపారు. వాటికి సంబంధించి పన్ను ఎగ్గొట్టారని ఐటీ అధికారులు తేల్చారు. బీబీసీ భారతీయ కంపెనీలు విదేశీ కంపెనీలకు డబ్బులు చెల్లించిన చోట కాంట్రాక్టు ఉద్యోగుల సేవలను కూడా ఉపయోగించుకున్నట్లు తెలిపారు. అలాంటి సేవలకు పన్ను చెల్లించాల్సి ఉంటుందని, చెల్లించలేదని ప్రస్తావించారు. విపక్షాలు తాజాగా ఈ విషయాలపై మాట్లాడకుండా ఐటి సోదాలనే వ్యతిరేకించారు. ఇది మరింత దేశ వ్యతిరేక చర్యగా చూడాలి.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## మనుషులంతా ఒకటే

అపర్ణ ఆరవ తరగతి చదువుతుంది. అపర్ణ వాళ్ళు ఉండేది ఒక మోస్తరు పల్లెటూరు.పల్లెటూరు అనగానే అమాయకత్వం, కలుపుగోలు తనం, ఒకరికొకరు అరమరికలు లేకుండా సహాయపడటం లాంటివి ఉంటూనే కులమతాల పట్టింపు కూడా ఉంటుంది.

అన్ని మతాల, కులాల వాళ్ళు ఆడా, మగా వరసలు కలుపుకుంటూ మాట్లాడతారు.కానీ ఆహార పానీయాదుల దగ్గరకు వచ్చేసరికి ఒక్కోసారి మూర?ంగా ప్రవర్తిస్తారు. మరీ పెద్దవారు ఇంకా చాలా పట్టుదలగా ఉండేవారు.

చాలాసార్లు పిల్లలకు ఈ విషయాల్లో అయోమయంగా అనిపించేది.



అరమరికలు లేకుండా అందరూ కలిసి మాట్లాడుకోవడం నిజమా?ఆహార విషయాల్లో పట్టింపులు పాటించడం అవసరమా? ఎటూ తేల్చుకోలేక పాపం కల్మషం లేని మనసులు కదా! చిన్నపిల్లలవి ఎటూ తేల్చుకోలేక పోయేది.

ఒకసారి సైన్స్ టీచర్ ఇంట్లో వాళ్ళ పాప పుట్టినరోజు వేడుకలు ఉన్నాయి ఆ పాప కి మూడేళ్లు. అపర్ణ స్కూల్ లో చక్కగా పాడుతుందని టీచర్లు అందరికి అపర్ణ అంటే ఒక ప్రత్యేకమైన అభిమానం. ఆ రోజు కూడ అపర్ణని సైన్స్ టీచర్ స్కూల్ ఐ పోగానే అపర్ణని తన ఇంటికి తీసుకుపోయాడు తన బిడ్డ పుట్టినరోజు వేడుకల్లో పాట పాడించడానికి.

సైన్స్ టీచర్ ఇంట్లో వాళ్ళ భార్య పుట్టినరోజు జరుపుకుంటున్న పాప, కొంతమంది చుట్టాలు, చుట్టుపక్కల పాప ఈడున్న ముగ్గురు నలుగురు పిల్లలు ఉన్నారు.

పాప వాళ్ల అమ్మ చక్కగా పాపకి కొత్త గౌను వేసి పాపకి హారతి ఇచ్చింది. అపర్ణ చక్కటి గొంతుతో ఒక దైవ గీతం పాడింది. వచ్చిన వాళ్ళంతా సంతోషించి ఇంకో పాట కూడా పాడమంటే అపర్ణ పాడింది.

వచ్చిన అందరికి పులిహోర, స్వీట్ పెట్టింది పాప వాళ్ళ అమ్మ. అపర్ణ కి ఇంటికి కూడా పులిహోర,స్వీట్ ఒక డబ్బాలో పెట్టిచ్చింది.అపర్ణ ఆ డబ్బాని ఇంటికి తీసుకువెళ్ళింది.

ఏమైంది అపర్ణా? ఎక్కడికి పోయావు?అంటూ అమ్మ అడిగిన ప్రశ్నకి అపర్ణ వాళ్ళ అమ్మ చేతిలో పులిహోర స్వీట్ ఉన్న డబ్బా ఇచ్చి జరిగిన సంగతి చెప్పింది.

అక్కడే ఉన్న అపర్ణ నాయనమ్మ ఆ మాటలు విని ఆ సైన్స్ టీచర్ వాళ్ళు మనమూ ఒకటేనా అంటూ అపర్ణమీద అరవ సాగింది. ఆచారాలు,కట్టుబాట్లు పిల్లలకి తెలియజేయాల్సిన బాధ్యత పెద్దవాళ్లదే అంటూ అపర్ణ తల్లి మీద, అలాగే అపర్ణ మీద.అపర్ణ ఈ అనుకోని పరిణామానికి బిత్తరపోయి వాళ్ళ అమ్మ దగ్గరగా వెళ్లి తల్లిని గట్టిగా పట్టుకుని కళ్ళలో నీళ్లు నింపుకొని అమ్మా నా కివన్ని తెలియవు కదా! అంది. అప్పుడు అపర్ణ తల్లి అపర్ణని దగ్గరకు తీసుకొని ఏం కాదు అపర్ణా ఇవి తెలుసుకోవలన పనే లేదు.నాయనమ్మ చెప్తుంది ఈ కాలానికి అవసరపడని ఉపయోగించని మాటలు.నువు బాధపడకు అని ఓదార్చింది.

అపర్ణ వాళ్ళ అమ్మ వాళ్ల అత్త దగ్గరికి వెళ్లి అత్తమ్మా దయచేసి ఇంకోసారి ఇలాంటి మాటలు పిల్లలకి చెప్పకండి. కులమతాల విషయాన్ని పిల్లలకి చెప్పడం మంచిది కాదు.అది మంచి విషయం కాకపోగా విషంతో సమానం. మనుషులంతా ఒకటే.మనుషులందరికి ఒకరితో ఒకరికి ఎన్నో రకాల అవసరాలుంటాయి. కలిసిమెలిసి ఉండాలని చెప్పాల్సిన మనమే వాళ్ళని కంగారు పెడితే ఎలా? అన్నది.

అపర్ణ నాయనమ్మ కూడా అవునమ్మా నువ్ చెప్పింది విన్నాక, నేను తప్పు చేశాననిపించింది. నిజమేనమ్మా ఇంకోసారి పిల్లలమనసులు గాయపరిచే మాటలు మాట్లాడను.నీ వల్ల ఒక మంచి సంగతి అర్థమైంది అన్నది.

- డా.భోజన్నగారి అనసూయ
నిజామాబాద్, 99898 22494

# భస్మాసురహస్తం కానున్న పథకాలు

పాకులకు పథకాలు మానసపుత్రికలు...ఒక్కో పథకంతో ఒక్కో వర్గాన్ని ఆకట్టుకోవడం ద్వారా ఓట్లు రాల్చే చెట్లలాగా వాటిని పెంచి పోషిస్తారు. ఇందుకు ఇందిరాగాంధీ హయాలో మొదలైన పథకాల వడ్డింపులు ఇప్పుడు నిరంతరాయంగా సాగుతున్నాయి. వీటికి మోడీ కూడా అతీతుడేం కాదు. దేశం లేదా రాష్ట్రాల్లో మౌలిక వసతులు పెంచి, ప్రజల జీవన ప్రమాణాలకు




అనుగుణంగా విద్యా వైద్యంతో పాటు ఉపాధి రంగాలను ప్రోత్సహించాల్సిన పాలకులు తాత్కాలిక ఉపశమనం కలిగించే లేపనాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఇలా పథకాలు వెల్లువలా ప్రవహిస్తున్నాయి. డబ్బులను పందేరం చేయకుండా నిరోధించే వ్యవస్థ ఏదీ మనదగ్గర లేకపోవడంతో పన్నులు బాదడం.. పథకాలు పెట్టడం అన్నచందంగా పాలన సాగుతోంది. ఎపిలో అయితే సిఎం జగన్ చేతికి ఎముక లేదన్నట్లు గా దానాలను చేపట్టారు. అదే పాలనగా భావిస్తున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణలో దళితులకు తీసుకుని వచ్చిన దళితబంధు కేవలం డబ్బుల పంపిణీ పథకంగా చూడాల్సిందే. నిజానికి వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు చూపించి, ఇల్లు కట్టించి ఉన్నతంగా తీర్చిదిద్దేలా చేస్తే ఈ దుబారా అసవరం వచ్చేది కాదు. కానీ ఇక్కడ ఓట్లు కూడా రాల్చుకోవాలి కనుక నేరుగా డబ్బులు వెదజల్లే పథకంగా రూపుదిద్దుకుంటోంది. దేశంలోని అనేక ప్రాంతాల లో ఇప్పటికీ అంటరానితనం, రెరడు గ్లాసుల విధానం అమల్లో ఉంది. దళితులు ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా ఎంతో వెనుకబడి ఉన్నారు. వారిని ఆర్థికంగా గుప్పిట్లో పెట్టుకున్న సమాజం చిన్నచూపు చూస్తోంది. రాష్ట్రంలో ఎక్కడ ఉపఎన్నికలు జరిగినా కేసీఆర్ ప్రభుత్వ ప్రాధాన్యాలు మారిపోతుంటాయి. ఇప్పుడు హుజూరాబాద్ ఉపఎన్నిక పుణ్యమా అని దళితబంధు పథకం పురుడు పోసుకుంది. దాంతో ఇప్పుడు ఆ పథకం గురించి కేసీఆర్ అద్భుతమని చెబుతున్నారు. హుజూరాబాద్ ఉపఎన్నికలో రాజకీయ ప్రయోజనం పొందడం కోసమే దళితబంధు పథకం అమలు చేస్తున్నామని స్వయంగా ముఖ్యమంత్రి చెప్పినందున ఆక్షేపించడానికి లేదు. అయితే కేసీఆర్ ఎత్తులూ, జిత్తులూ తెలుసుకున్న రాజకీయ పార్టీలు అందుకు విరుగుడుగా ఆలోచన చేస్తున్నాయి. దళితబంధుతో పాటు, గిరిజన బంధు, మైనార్టీ బంధు కావాలన్న నినాదాలను తెరపైకి తెచ్చి ఆయా వర్గాలను రెచ్చగొడు తున్నాయి. రాజకీయ లబ్ది కోసం కేసీఆర్ ఆవిష్కరించిన దళితబంధు పథకం ఆయనకు మేలు చేస్తుందా లేదా అన్నది త్వరలో తేల్చనుంది. ఓట్ల వర్షం కురుస్తుందని కేసీఆర్ లెక్కలు వేసుకుంటు న్నప్పటికీ క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న టీఆర్ఎస్ నాయకులు, మంత్రుల్లో మాత్రం అది గుబులు పుట్టిస్తోంది. అయితే గతంలో కెసిఆర్‌ను తిట్టిపోసిన మోత్కుపల్లి నర్సింహులు లాంటి వారు దళిత జనోద్ధారకుడిగా కీర్తిస్తున్నారు. అనేకమంది దళిత నేతలు కూడా కెసిఆర్‌ను ప్రశంసిస్తున్నారు. రాష్ట్రంలో దళితుల పరిస్థితి దారుణంగా ఉందని, వారికి ఇంతకాలానికి మంచి జరుగబోతున్నదని చెబుతున్నారు. తెలంగాణలోని దళితులు ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా ఎంతో వెనుకబడి ఉన్నారు. అయితే పథకాల బడ్జెట్ లెక్కలు మారుతున్నాయి. బడ్జెట్‌ను మించి హామీలు గుప్పిస్తున్నారు. దీంతో రానురాను ఇవి మోయలేని భారంగా మారనున్నాయి. అలాగే అన్ని కులాలు, వర్గాల వారు తమకో ..అంటూ రాగం తీస్తున్నారు. ఈ క్రమంలో ఈ పథకాలు భస్మాసుర హస్తం కానున్నాయి. కులాల కుంపట్లు రాజుకునే ప్రమాదం ఉందని పలువర్గాలు ఆందోళన చెందుతున్నారు. అదే సమయంలో దళితబంధు తరహాలో తమకు కూడా ఇటువంటి పథకం అమలు చేయాలని సమాజంలోని వివిధ వర్గాల నుంచి డిమాండ్లు మొదలయ్యాయి. దళితబంధు కింద ఒక్కో కుటుంబానికి ప్రభుత్వం నుంచి పది లక్షల రూపాయల చొప్పున పంచిపెట్టనున్నందున తమకు కూడా అలాగే ఇవ్వాలని బీసీలు, ఆదివాసీలు కోరడం మొదలైంది. ఇది ఎక్కడి వరకు దారితీస్తుందో తెలియదు. అలాగే వివిధ రాజకీయ పార్టీలు కూడా వారిని ఎగదోస్తూనే ఉంటాయని గుర్తించాలి.

ఇలాంటి పథకాలు నిజంగానే భస్మాసుర హస్తంలా తయారవుతాయనడంలో సందేహం లేదు. అదే సమయంలో తమ నియోజకవర్గంలో అభివృద్ధి కావాలంటే ఉపఎన్నిక రావాల్సిందేనన్న డిమాండ్లు పుట్టుకుని వస్తున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ సదుద్దేశ్యంతోనే దళితబంధును ప్రవేశపెట్టినా అది విపరీత పరిణామాలకు దారితీసే ప్రమాదం కూడా పొంచి ఉంది. దళితబంధు గురించి ఎంత గొప్పగా చెప్పుకొం టున్నప్పటికీ, దళిత నాయకులతో ప్రకటనలు చేయిస్తున్నప్పటికీ ఆశించిన ఫలితం దక్కడానికి సమయం పడుతుంది. అలాగే అనవసరంగా పందేరాల ద్వారా తేనెతుట్టెను కదిపి నట్లుగానే భావించాలి. ప్రజలలో ఆశలు పుట్టించడం వల్ల అవి నెరవేర్చకపోతే నేతల వ్యూహం బెడిసి కొట్టే ప్రమాదం లేకపోలేదు. మరోవైపు కేంద్రప్రభుత్వం విధిస్తున్న షరతుల వల్ల ఎడాపెడా అప్పులు చేయడానికి కూడా వీలు లేని పరిస్థితి ఏర్పడింది. దీనిని అధిగమించేందుకు ఎలాంటి కార్యక్రమాలు చేపడతారన్నదే ముఖ్యం.

# స్థానిక సమస్యల పరిష్కారం... పంచాయితీ రాజ్ లక్ష్యం

### ఫిబ్రవరి 19...పంచాయితీ రాజ్ పిత బల్వంతరాయ్ మెహతా జయంతి సందర్భంగా...

భారత దేశంలోని అతి ప్రాచీన వ్యవస్థ పంచాయతీరాజ్ వ్యవస్థ. గ్రామస్థాయిలో అమల్లో ఉండే అతి ప్రాచీన పాలనా వ్యవస్థే పంచాయతీ. ఇదే స్థానిక స్వపరిపాలనా సంస్థలవ్యవస్థ. ప్రాచీన కాలంలో పనిచేస్తున్న గ్రామ పాలనా వ్యవస్థ నాటి సాంఘిక పరిస్థితుల కనుగుణంగా గ్రామ వృత్తి పనివారల ప్రతినిధులతో పనిచేయగా, బ్రిటిష్ పాలన కాలంలో గవర్నర్ జనరల్ రిప్పన్ ప్రోత్సాహంతో స్థానిక స్వ పరిపాలనా సంస్థలు రూపు దిద్దుకున్నాయి. 1919, 1935 భారత ప్రభుత్వ చట్టాలు కొంత వీటికి బలం చేకూర్చాయి. భారత దేశంలో మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను ప్రారంభించిన తొలి రాష్ట్రం



రాజస్థాన్ కాగా, 1959 నవంబరు 1న, ఆంధ్ర ప్రదేశ్ లో దేశంలోనే రెండవదిగా, మహబూబ్ నగర్ జిల్లా, షాద్‌నగర్లో ప్రారంభమైంది. గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీ, బ్లాకు స్థాయిలో పంచాయతి సమితి, జిల్లా స్థాయి లో జిల్లా పరిషత్ ఏర్పడింది. 1986లో బ్లాకు స్థాయి వ్యవస్థని మండల పరిషత్‌గా మార్చారు.

కేంద్ర ప్రభుత్వ చొరవతో ప్రయోగా త్మక ప్రాతిపదికగా, సమాజ వికాసా భివృద్ధి కార్యక్రమం (కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్) 1952లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ద్వారా దేశంలో బాగా వెనుకబడిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, రవాణా సౌకర్యా లు, కుటీర పరిశ్రమలు అనే ఐదు రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారు. 1953లో ఈ పథకాన్నే జాతీయ విస్తరణ సేవా పథకం (నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ స్కీమ్) గా దేశ మంతటా అమలు చేశారు. ఈ కార్యక్రమాల ప్రభావాన్ని అంచనా వేయడానికి బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన నిపుణుల కమిటీ ని 1956లో నియమించా రు. ఈ కమిటీ తన నివేదికను 1957లో సమర్పించింది. ఈ కమిటీ సిఫారసులే పంచాయతీరాజ్ వ్యవస్థ (ప్రజాస్వామ్య వికేంద్రీకరణ) ఏర్పాటుకు మూలాధారం అయినాయి.

బల్వంతరాయ్ మెహతా (1900 ఫిబ్రవరి 19 - 1965 సెప్టెంబరు 19) స్వాతంత్ర్య సమర యోధుడు, సామాజిక కార్యకర్త, పంచాయితీ రాజ్ నూతన వ్యవస్థ మార్గదర్శకుడు. ఆయన బర్డోలి సత్యాగ్రహ భాగస్వామి. గుజరాత్ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రిగా పనిచేశాడు. స్వయం పాలన కోసం ప్రజల పోరాటం ఆయన జీవితా శయం. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ సంబంధంగా... "బల్వంతరాయ్ మెహతా కమిటీ" సిఫార్సులు దేశంలో అమలు పరచబడి, ప్రాచుర్యం పొందిన పంచాయితీ రాజ్ అనే విప్లవాత్మక కార్యక్రమంతో మెహతా గుర్తింపు పొందాడు.

స్వాతంత్ర్యం తరువాత మెహతా భారతదేశ లోక్‌సభకు పార్లమెంటు సభ్యునిగా రెండుసార్లు ఎన్నికయ్యా డు. పార్లమెంట్ అంచనా కమిటీ అధ్యక్షుడుగా ఉన్నాడు. ప్రణాళిక ప్రాజెక్ట్స్ కమిటీ అధ్యక్షుడుగా రాష్ట్రాలలో మూడు అంచెల వ్యవస్థ స్థాపన కోసం మెరుగైన విధానానికి అద్భుతమైన నివేదికను సిద్ధం చేశాడు. తద్వారా భారత దేశపు పంచాయితీ రాజ్ ఫాదర్‌గా ప్రశంసించ బడ్డాడు.

1952, అక్టోబరు 2న ప్రవేశ పెట్టిన సమాజ అభివృద్ధి కారక్రమం ప్రాతి పదికగా, జాతీయాభివృద్ధి మండలి 1957, జనవరి, 16న బల్వంత్ రాయ్ గోపాల్ మెహతా అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 1953, అక్టోబరు 2న ప్రవేశ పెట్టిన జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం పథకాలు ఎంతవరకు విజయవంతం అయి నాయో సమీక్షించి, గ్రామ పరిపాలనలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించ డానికి అవసరమయ్యే సంస్థాగత ఏర్పాటును సిఫార్సు చేసింది.

బల్వంతరాయ్ మెహతా కమిటీ ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ప్రజల భాగస్వామ్యం అనే అంశాలతో 3 - అంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ ను సిఫారసు చేస్తూ, తన నివేదిక ను 1957, నవంబరు 24న జాతీయాభివృద్ధి మండలికి సమర్పించిం ది. కమిటీ నివేదికను జాతీయాభివృద్ధి మండలి 1958, జనవరిలో ఆమోదించింది. ఈ నివేదికలోని అంశాల అమలు వివిధ రాష్ట్రాలు పంచాయతీరాజ్ సంస్థఏర్పాటుకు ప్రయత్నించాయి.

భారత దేశంలో 1959 అక్టోబరు 2న రాజస్థాన్‌లోని నాగూర్ జిల్లాలో పంచాయతీరాజ్ వ్యవస్థను లాంచ నంగా ప్రారంభించారు. రాజస్థాన్ రాష్ట్రంలో, నాగోర్ జిల్లాలోని, సికార్ అనే ప్రాంతంలో ఈ విధానా న్ని ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ప్రారంభిస్తూ చేసిన వ్యాఖ్యానం..."నేడు ప్రారంభమ వుతున్న స్థానిక స్వపరిపాలనా సంస్థలు భారత ప్రజాస్వామ్యానికి ప్రాతిపదికగా పనిచేస్తూ జాతి నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తూ, భవిష్యత్ నాయకత్వానికి పాఠశాలలుగా తోడ్పడతాయి". మూడు అంచెల విధానాన్ని ప్రారంభించిన రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. 1959, నవంబరు 1న ఆంధ్రప్రదేశ్లోని రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ వద్ద నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నెహ్రూ ప్రారంభించారు.

బల్వంతరాయ్ మెహతా కమిటీ చేసిన ముఖ్యమైన సిఫార్సులు... దేశంలో 3 అంచెల పంచాయతీ రాజ్ విధానం ఏర్పాటు చేయాలి. 1) జిల్లా స్థాయిలో - జిల్లా పరిషత్, 2) బ్లాకు స్థాయిలో - పంచాయతీ సమితి, 3) గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీప్రజల భాగస్వామ్యం కల్పించడానికి పంచాయతీరాజ్ వ్యవస్థను నెలకొల్పాలి. గ్రామ పంచాయతీ వ్యవస్థకు ప్రత్యక్ష ఎన్నిక లను నిర్వహించాలి. ఈ ఎన్నికలు పార్టీ ప్రాతిపదికన కాకుండా, స్వతంత్ర ప్రాతిపదికపై జరపాలి. స్థానిక సంస్థలకు ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి నియమ బద్ధంగా ఎన్నికలు జరపాలి. స్థానిక సంస్థలకు తగిన అధికారాలను, ఆర్థిక వనరులను సమకూర్చాలి.

భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పథకాలన్నీ స్థానికసంస్థల ద్వారానే నిర్వహించాలి. స్థానిక స్వపరిపాలనలో జిల్లా కలెక్టరు కీలకపాత్ర పోషించాలి. కింది స్థాయి లో మినహాయించి, మాధ్యమిక, ఉన్నత స్థాయుల్లో పరోక్ష ఎన్నికలు నిర్వహించాలి. అధికారాల, పరిపాలనా, వనరుల, ప్రణాళికా, ప్రజాస్వామ్య వికేంద్రీకరణలు జరగాలి. పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్లు మంజూరు చేయాలని బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సూచించింది. స్థానిక సమస్యలను స్థానికంగా పరిష్కరించడం, ప్రజలను రాజకీయంగా చైతన్యం చేయడం పంచాయతీ రాజ్ వ్యవస్థ యొక్క ప్రధాన లక్ష్యం. ఆ లక్ష్య సాధన కోసం స్వాతంత్ర్యానంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తనవంతు కృషి చేస్తూనే ఉన్నాయి.



-ఆర్కె సంగనభట్ల
9440595494

# నేడు మరాఠా మహాయోధుడు శివాజీ జయంతి

భారత చరిత్రలో శివాజీకి ఉన్న ఘనత మరే రాజుకు లేదనడంలో అతిశయోక్తి లేదు. విదేశీ దుండగుల దాడులను తట్టుకుని మరత్వాడాను నిలిపిన మహామోధుడాయన.

శివాజీ క్రీ.శ. 1630 ఫిబ్రవరి 19వ సంవత్సరం వైశాఖమాసపు శుక్లపక్ష



తదియనాడు పూణెళి జిల్లాలోని జున్నార్ పట్టణం దగ్గర శివనేరి కోటలో షాహాజీ, జిజియాబాయి దంపతులకు జన్మించాడు. వీరు మహారాష్ట్ర లోని వ్యవసాయం చేసుకునే భోస్లే కులానికి చందినవారు. శివాజీ తల్లి జిజియాబాయి యాదవ క్షత్రియ వంశమునకు చెందిన ఆడ పడుచు. శివాజీకి ముందు పుట్టిన అందరూ మృతి చెందగా ఆమె పూజించే దేవత అయిన శివై పార్వతి పేరు శివాజీకు పెట్టింది. శివాజీ తల్లి అతనికి పుట్టిన భూమి పైన, ప్రజల పైన ప్రేమ కలుగునట్లు విద్యాబుద్ధులు నేర్పింది. చిన్నప్పటినుండి భారత రామాయణ బలి చక్రవర్తి గాథలు చెప్పి వీర లక్షణాలు మొలకింప చేసింది. పరమత సహనం, స్త్రీల పట్ల గౌరవం తన తల్లివద్దనే నేర్చుకున్నాడు. తన తండ్రి పొందిన పరాజయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి అనతి కాలంలో శివాజీ యుద్ధ తంత్రాలలో నిష్ణాతుడయ్యాడు. సకల విద్యలు తెలుసుకొన్న శివాజీ మరాఠా సామ్రాజ్య స్థాపనే లక్ష్యంగా తన వ్యూహాలు మొదలు పెట్టాడు. 17 ఏళ్ళ వయసులో శివాజీ మొట్టమొదటి యుద్ధం చేసి బిజాపూర్ సామ్రాజ్యానికి చెందిన తోర్నా కోటను సొంతం చేసుకున్నాడు. మరో మూడేళ్ళలో కొండన, రాజ్‌ఘడ్ కోటలను సొంతం చేసుకొని పూణెళి ప్రాంతాన్నంతా తన స్వాధీనంలోకి తెచ్చుకున్నాడు.

1666లో ఔరంగజేబు తన యాభయ్యవ పుట్టినరోజు సందర్భంగా శివాజీని, అతని ఆరేళ్ళ కొడుకు శంభాజీని ఆగ్రాకు అహ్వానించాడు. సభలో శివాజీని సైనికాధికారుల వెనుక నిలబెట్టి అవమానపరిచాడు. ఇది సహించలేని శివాజీ బయట వెళ్తుండగా భటులు చుట్టుముట్టి శివాజీ ఉంటున్న అతిథి గృహానికి తీసుకెళ్ళి అక్కడే బందీ చేశారు. ఆ తరవాత అక్కడి నుంచి మారువేశంలో తప్పించుకున్నాడు. ఇలా మొగులలను ముప్పు తిప్పలుపెట్టి స్వదేశం కోసం నిరంతరంగగా శ్రమించిన యుద్ధవీరుడు శివాజీ.

# పరిశ్రమగా వ్యవసాయం విస్తరించాలి

### మంత్రి నిరంజన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,ఫిబ్రవరి18(ప్రజామంటలు): వ్యవసాయం ఒక పరిశ్రమగా విస్తరించాలని మంత్రి నిరంజన్ రెడ్డి వ్యాఖ్యానించారు. దేశం మొత్తం వ్యవసాయ రంగంలో తెలంగాణ రాష్ట్రాన్నే ఆదర్శంగా తీసుకుంటోందని చెప్పారు. రైతులకు ఆధునిక పరికరాలు అందించడం ఎంతో అవసర మన్నారు. భారతదేశంలో వ్యవసాయం పనితీరు మారాలని అభిప్రాయ పడ్డారు. పెట్టుబడి ఖర్చులు తగ్గాలంటే పరికరాలతో ఉపయోగం



ఉంటుందన్నారు. ప్రపంచంలో అన్ని దేశాలకు భారతదేశమే ఆహారం అందించగలదన్నారు. సీఎం కేసీఆర్ నియోజకవర్గంలో నూతన ఆధునిక పరికరాల పరిశ్రమ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలంగాణలోని 5 కోట్ల జనాభాలో 96శాతం 5 ఎకరాలలోపు రైతులు ఉన్నారని మంత్రి నిరంజన్ రెడ్డి చెప్పారు. అన్ని రకాల పంటలు పండే ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని వ్యాఖ్యానించారు. తక్కువ భూమి ఉన్నా.. అందులోనూ అద్భుతమైన పంటలు పండించాలన్నారు. రూ.20 కోట్ల వ్యయంతో ఎకరా స్థలంలో పరిశ్రమ ఏర్పాటు చేస్తామన్నారు. ఇదే తరహాలో సిరిసిల్ల టీఎస్ఐసీ పరిశ్రమలోనూ రూ60 కోట్లతో 20 ఎకరాల విస్తీర్ణంలో నూతన పరిశ్రమ ఏర్పాటు చేయనున్నట్లు అక్షయ అగ్రి పరిశ్రమ యాజమాన్యం వెల్లడించింది.

# బిజెపిని నిలవురించేందుకు మద్దతు ఇచ్చాం: కూనంనేని

హైదరాబాద్,ఫిబ్రవరి18(ప్రజామంటలు): పొత్తులపై సీపీఐ రాష్ట్ర కారదర్శి కూనంనేని సాంబశివరావు కీలక వ్యాఖ్యలు చేశారు. సీపీఐ, సీపీఎం పార్టీలు తలుచుకుంటే రాష్ట్రంలో అధికారం తారుమారు అవుతుందని చెప్పారు. సీట్ల పంపకాలపై ఇప్పటివరకు బీఆర్ఎస్‌తో చర్చలు జరపలేదని స్పష్టం చేశారు.



కమ్యూనిస్టులకు కేటాయించే సీట్లపై సీఎం కేసీఆర్‌తో మాట్లాడుతామని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమకు సీట్లు ఇవ్వరంటూ వ్యాఖ్యానించారు. పొత్తులో భాగంగా ఎన్ని సీట్లు కోరుతామనేది ఎన్నికల సమయంలో మాత్రమే బయటకు చెబుతామన్నారు. రాష్ట్రంలో మెజారిటీ అసెంబ్లీ స్థానాల్లో కమ్యూనిస్టుల ప్రభావం ఉంటోందని తెలిపారు. కొత్తగూడెం సీటు విషయంలో తాను స్వార్థపూరితంగా వ్యవహరిస్తున్నానని వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. 'బీఆర్ఎస్ తో పొత్తు పొత్తే.. ఆ పార్టీతో పోరాటం పోరాటమే' ఉంటుందన్నారు. దేశానికి ప్రమాదంగా మారిన బీజేపీని నిలువరించేందుకే మునుగోడులో బీఆర్ఎస్ కు మద్దతు తెలిపామని మరోసారి చెప్పారు.

## జొమాటో డెలివరీ బాయ్స్ కోసం షెల్టర్ హోమ్స్

### విశ్రాంతి కోసం ఏర్పాటు చేస్తున్న సంస్థ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి18(ప్రజామంటలు): జొమాటో.. డెలివరీ బాయ్‌ల అవసరాలను తీర్చేందుకు 'ది షెల్టర్ ప్రాజెక్ట్' అనే కాన్సెప్ట్ ను తీసుకొచ్చింది. వీటినే రెస్ట్ స్టాప్ లు అని కూడా అంటారు. ఈ షెల్టర్ స్టాప్ లో ఫుడ్ డెలివరీ ఎగ్జిక్యూటివ్ లు విశ్రాంతి తీసుకోవచ్చు. 'ప్రతీరోజు కష్టమర్ల ఆకలి తీర్చడంలో డెలివరీ బాయ్స్ కీలక పాత్ర పోషిస్తారు. వాతావరణం ఎలా ఉన్నా అనుకున్న సమయానికి డెలివరీ చేస్తారు. మా సిబ్బంది శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని ది షెల్టర్ ప్రాజెక్ట్ ని ప్రారంభించామ'ని జొమాటో సీఈఓ దీపెందర్ గోయల్ అన్నారు. ఇందులో భాగంగా జొమాటో ఉన్న నగరాల్లో డెలివరీ బాయ్స్ కోసం కొన్ని రూమ్స్ నిర్మించనున్నారు. అందులో సోఫా, నీళ్లు, టాయిలెట్స్, ఇంటర్నెట్, ఛార్జింగ్ పాయింట్స్ లాంటి సౌకర్యాలతో పాటు, ఫస్ట్ ఎయిడ్ కిట్స్, కొన్ని రకాల ఫుడ్ ఐటమ్స్ కూడా ఉంటాయి. డెలివరీ చేస్తూ అలసిపోతే ఇక్కడికి వచ్చి రెస్ట్ తీసుకోవచ్చు. జొమాటో తీసుకున్న ఈ నిర్ణయానికి సోషల్ మీడియాలో ప్రశంసలు కురిపిస్తున్నారు.


# కామినేని ఆసుపత్రిపై కేసు నమోదు

### వ్యక్తి మరణంతో బంధువుల ఫిర్యాదు

హైదరాబాద్,ఫిబ్రవరి18(ప్రజామంటలు): ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్ వైద్యులు, మేనేజ్మెంట్‌పై కేసు నమోదైంది. గత రెండురోజుల క్రితం కామినేని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రవీందర్ అనే వ్యక్తి మృతి చెందిన ఘటనలో ఈ కేసు నమోదైంది. గత 13 రోజుల క్రితం హెర్నియా ఆపరేషన్ కోసం ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్ లో చేరిన రవీందర్ అనే వ్యక్తికి చిన్న సర్జరీ చేయాలని చెప్పి జాయిన్ చేసుకుని చివరికి చంపేశారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. సర్జరీ సమయంలో మత్తుమందు డోస్ ఎక్కువ కావడంతో మత్తు మందు పడలేదని ఐసీయూలో వెంటిలేటర్ పై పెట్టాలని చెప్పి లక్షల రూపాయల డబ్బులు దండుకున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చివరికి చికిత్స పొందుతూ రవీందర్ మృతి చెందాడని, బాడీని తీసుకుని వెళ్ళాలని ఆస్పత్రి వర్గాలు చెప్పినట్లు మృతుని బంధువులు చెబుతున్నారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లనే రవీందర్ చనిపోయాడని ఆరోపిస్తూ కుటుంబసభ్యులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీంతో ఆపరేషన్ చేసిన డాక్టర్ కృష్ణ చౌదరితో పాటు ఆస్పత్రి మేనేజ్మెంట్ పై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. కాగా నెల వ్యవధిలోనే ఇలాంటి ఘటన కామినేని ఆసుపత్రిలో జరగటం ఇది రెండోసారి కావడం గమనార్హం.

## హైకోర్టుకు చేరిన ఇల్లందు మున్సిపల్ వ్యవహారం

భద్రాద్రి కొత్తగూడెం,ఫిబ్రవరి18(ప్రజామంటలు): ఇల్లందు మున్సిపాలిటీ అస మృతి పోరు రోజుకో మలుపు తిరుగుతుంది. మున్సిపల్ ఛైర్మన్‌పై తిరుగు బాటు ప్రకటించిన కౌన్సిలర్లు తాజాగా హైకోర్టును ఆశ్రయించారు. కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చినా అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. నిబంధనల ప్రకారం మూడేళ్ల



పదవీకాలం ముగిసిన తర్వాత ఛైర్ పర్సన్‌పై అవిశ్వాసం పెట్టే అవకాశమున్నా అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని పిటిషన్‌లో ప్రస్తావించారు. 4 రోజులుగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసేందుకు ప్రయత్నించగా ఎట్టకేలకు శుక్రవారం అర్ధరాత్రి కోర్టు దాన్ని స్వీకరించింది. ఈ నెల 21న ఈ పిటిషన్ విచారణకు వచ్చే అవకాశముంది.

# ఏడుపాయలలో శివరాత్రి ఉత్సవాలు

### వనదుర్గామాత దర్శనానికి పోటెత్తిన భక్తులు

మెదక్,ఫిబ్రవరి18(ప్రజామంటలు): ఏడుపాయల జాతర ఏటా మహా శివరాత్రి సందర్భంగా మూడు రోజుల పాటు వైభవంగా



జరుగ నుంది. శివరాత్రి కోసం ఇక్కడికి వేలాదిగా భక్తులు తరలిచ్చారు. వేకువ జామునుంచే నదీపాయల్లో స్నానాలు ఆరించిన భక్తులు వనదుర్గామాతను దర్శనం చేసుకున్నారు.. మహాశివరాత్రి సంద ర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల జాతరకు భారీగా ఏర్పాట్లు చేశారు. ఇక్కడికి వేలాదిగా భక్తులు తరలి రానుండడంతో పెద్ద ఎత్తున ఉత్సవాలు జరుగుతాయి. ఏటా మహాశివరాత్రి సందర్భంగా ఏడుపాయలలో జాతర కన్నుల పండువగా నిర్వహిస్తారు. ఈ జాతరను ప్రభుత్వం రాష్ట్ర ఉత్సవంగా నిర్వహిస్తోంది. మహాశివరాత్రి మరుసటి రోజు సంప్రదాయం ప్రకారం వందకుపైగా ఎద్దుల బండ్లు, గుమ్మటాల బండ్లను జాతర ప్రాంగణంలో వూరేగిస్తారు. మూడో రోజు రథోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయి. రాష్ట్ర ఉత్సవం కావడం, లక్షలాదిగా భక్తులు తరలిరానుండడాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసారు. గలగలపారే మంజీరా నదీ పాయల్లో పుణ్యస్నానాలు చేసి, కోరిన కోర్కెలు తీర్చే శక్తిగా కీర్తించే వనదుర్గా మాతను దర్శించుకుని తరిస్తారు.

ఏడుపాయలలోని ఆలయం ఏడాది పొడుగునా నిత్యం దీపధూప నైవేద్యాలతో అలరారుతోంది. మంజీరా ఏడుపాయల్లో ఓ పాయ ఒడ్డున రాతిగుహలో వనదుర్గామాత కొలువై ఉంది. భక్తుల సౌక ర్యార్థం జాతర ప్రాంగణంలో మొత్తం పది చోట్ల జల్లు స్నానాలకు ఏర్పాట్లు చేశారు. తాగునీటి వసతి, మరుగుదొడ్ల సౌకర్యాన్ని గ్రామీణ నీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో చేపట్టారు.

# తెలంగాణ అభివృద్ధికి కెసిఆర్ అహర్నిశలు కృషి

### రాబోయే రోజుల్లో దేశంలో గొప్ప నాయకుడవుతారు

### కురవి వీరభద్రుడిని దర్శించుకున్న మంత్రి సత్యవతి

కురవి, ఫిబ్రవరి18(ప్రజామంటలు): తెలంగాణను అన్ని రంగాల్లో తీర్చి దిద్దేందుకు, రాష్ట్రం సుభిక్షంగా ఉండేందుకు సీఎం కేసీఆర్ అహర్ని శలు కృషి చేస్తున్నారని రాష్ట్ర గిరిజన,స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. రాబోయే రోజులలో కేసీఆర్ దేశంలోనే గొప్ప నాయకుడవుతారని అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. కురవి ఆలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి ఐదు కోట్ల రూపాయలను కేటాయించగా వీటితో 75 శాతం పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. వచ్చే ఏడాది శివరాత్రి కల్లా పనులన్నీ పూర్తవుతాయని తెలిపారు. కురవి ప్రాంతాన్నిత్వరలో పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. ఈ ప్రాంతంలో హరిత హోటల్ ఏర్పాటుకు ప్రతిపాదనలను అధికారు లకు అందించామని ఆమె తెలిపారు. ఈ



సందర్భంగా ప్రజలకు ఆమె శివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆమె వెంట ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, కురవి జడ్పీటీసీ బండి వెంకటరెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్ , జిల్లా కలెక్టర్ శశాంక, ఎస్పీ శరత్ చంద్ర పవార్, బీఆర్ఎస్ నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, వల్లూరి కృష్ణారెడ్డి, నెహ్రూ నాయక్, జీవన్ నాయక్, బొడ శ్రీను నాయక్, భద్రు, నాగన్న, డాక్టర్ సుందర్ నాయక్, బొమ్మకంటి వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# కీసరలో ప్రత్యేక పూజలు చేసిన మల్లారెడ్డి

### రాంబాగ్ ఆలయంలో మహారుద్రాభిషేకం

మేడ్చల్,ఫిబ్రవరి18(ప్రజామంటలు): మహా శివరాత్రి పర్వదినం వేళ కీసర గుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. మంత్రి మల్లారెడ్డి తమ కుటుంబ సభ్యులతో కలిసి తెల్లవారుజామున ప్రత్యేక పూజలు





చేశారు. కీసర గుట్టకు తెల్లవారుజామునే భారీగా భక్తులు చేరుకుం టున్నారు. ఆలయ పరిసర ప్రాంతంలో ఉన్న శివలింగాలకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. దర్శనం అనంతరం వేదపండితులు ఆశీర్వచ నాలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. స్వామి వారి దివేనలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఇదిలావుంటే మహాశివరాత్రి సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ రాంబాగ్ చిన్న అనంతగిరి దేవాలయంలో తెల్లవారుజామున 5 గంటల నుండి మహా రుద్రాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. హైదర్ గూడ ప్రణవభక్త సమాజం ఆధ్వర్యంలో మహా రుద్రాభిషేకం నిర్వహించారు.

ప్రతి సంవత్సరం సుమారు 50 వేల మంది భక్తులు చిన్న అనంతగిరి దేవాలయాన్ని మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా దర్శించు కోవడం విశేషం. 400 ఏండ్ల చరిత్ర గలిగిన ఈ దేవాలయంలో కోరుకున్న కోరికలు తీరుతా యని భక్తుల నమ్మకం. ఈ సంవత్సరం సుమారు 80 వేల మంది భక్తులు చిన్న అనంతగిరి దేవాలయాన్ని సందర్శిస్తారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశామ న్నారు. రాష్ట్రవ్యాప్తంగా శైవక్షేత్రాలు శివనామ స్మరణతో మార్మోగు తున్నాయి. హైదరాబాద్ వనస్థలి పురం గణేళిశ్ ఆలయంలో మహా దేవునికి రుద్రాభిషేకం కొనసాగుతున్నది.

# కొమురవెల్లిలో శివరాత్రి వేడుకల సందడి

### భారీగా తరలివచ్చిన భక్తులు

### ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్న పెద్దపట్నం

సిద్దిపేట,ఫిబ్రవరి18(ప్రజామంటలు): కొమురవెల్లి మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి నాడు ఆలయంలో స్వామి వారికి మహాన్యాసపూర్వక అభిషేకంతో పాటు నిరంతరం అభిషేకాలు చేపట్టారు. ఆలయం తరపున నిర్వహించే 'పెద్దపట్నం' ప్రత్యేక ఆకర్షణ కానుంది. ఈ వైవిధ్య పూజా కార్యక్రమం తెలం గాణకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. దీనికోసం భారీగా భక్తులు తరలిరానున్నారు. భక్తుల రాకను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఇవో తెలిపారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. భారీగా భక్తుల రాకను దృష్టిలో పెట్టుకుని పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. పట్నం' అంటే స్వామికి కల్యాణం చేయడం. హిందూ సంప్రదాయం ప్రకారం పెళ్లికి ముందు 'పోలు' (బియ్యంతో పోయడం) కార్యక్రమాన్ని కొమురవెల్లిలో వీరశైవ ఆగమశాస్త్ర ప్రకారం నిర్వహిస్తారు. శివరాత్రి నాటి అర్ధరాత్రి పంచవర్ణాలతో పెద్దపట్నం వేస్తారు. పట్నాన్ని తిలకించి చిందేస్తే తమ కష్టాలు కడతేరతాయని భక్తుల ప్రగాడ విశ్వాసం. ప్రత్యేకంగా నిర్మించిన కల్యాణ వేదికపై ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

# వేయిస్తంభాల గుడిలో శివరాత్రి వేడుకలు

### వేకువ జాము నుంచే ప్రత్యేక పూజలు

### భారీగా తరలిచ్చిన భక్తులు

వరంగల్,ఫిబ్రవరి18(ప్రజామంటలు): హన్మకొండ వేయిస్తంభాల గుడిలో శివరాత్రి వేళ పాంచాహ్నిక దీక్షతో ఉత్సవాలు కోలా హలంగా చేపట్టారు. రుద్రేశ్వరి, రుద్రేశ్వరులకు మంగళస్నానాలు చేయించి వధూవరులుగా చక్కగా అలంకరించారు. ఉదయం



మూడింటికే స్వామికి సుప్రభాత సేవ, మంగళవాయిద్య సేవ, మహాగణపతికి నవరసాభిషేకం నిర్వహించి తర్వాత రుద్రేశ్వరుడికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, సామూహిక రుద్రాభిషేకం చేసారు. రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలంలో విశేషంగా మహా రుద్రాభిషేకం ఉంటుంది. శివరాత్రి మర్నాడు స్వామికి నాకబలి, సదస్యం కార్యక్రమాలు ఉంటాయి. పూర్ణాహుతితో ఉత్సవాలు ముగుస్తాయి. కాకతీయుల కళావైభవానికి, భక్తి పారవశ్యానికి నిలయం వేయి స్తంభాల దేవాలయం. వేయి స్థంబాల పేరుతో నిర్మితమైన ఆలయ వైభవం నేటికి కొనసాగుతుంది. ఈ దేవాలయంలో శివలింగాన్ని రుద్రేశ్వరస్వామిగా కొలుస్తారు. అంతేకాదు వేయిస్థంభాల దేవాలయానికి మరో విశిష్టత ఉంది. భక్తి భావంతో పాటు ఆలయంలో శిల్పకల ఉట్టిపడుతుంది. వేయిస్తంభాల దేవాలయాన్ని త్రికుటాల యంగా పిలుస్తారు. ఇక్కడ



శివునితోపాటు విష్ణుమూర్తి, సూర్య భగవానుడు కొలువుదీరాడు. 850 ఏళ్ల ఘనచరిత కలిగి దేశంలోనే ప్రముఖ పర్యటక ప్రాంతాల్లో ఒకటిగా గుర్తింపు పొందిందీ ఆలయం. రుద్రేశ్వరాల యంగానూ దీనికి పేరుంది. క్రీ.శ. 1163లో కాకతీయుల రాజు రుద్రదేవుడి హయాంలో వేయిస్తంభాల ఆలయాన్ని నిర్మించారు. వేయి స్తంభాలతో ఆలయంతో పాటు ఆలయానికి ఎదురుగా కళ్యాణ మండపాన్ని అత్యంత సుందరనీగా తీర్చిదిద్దారు.

## కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయంలో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ ప్రత్యేక పూజలు

జగిత్యాల,ఫిబ్రవరి18(ప్రజామంటలు): మహా శివరాత్రి పర్వదినం సంద ర్భంగా రాష్ట్రంలోని పలు శివాలయాలు శివనామస్మరణతో మారు మ్రోగాయి. ఈ సందర్భంగా శనివారం తెల్లవారుజాము నుంచే ఆలయాలకు భక్తుల తాకిడి మొదలయ్యింది. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ కోటిలింగాలలో కోటేశ్వర



స్వామిని, ధర్మపురి రాజేశ్వరాలయంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంత్రి దంపతులకు స్వాగతం పలికి సన్మానించారు. పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం జనగామ శివాలయంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం చేశారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయంలో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ ప్రత్యేక పూజలు చేశారు. శనివారం మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారుజాము నుంచే భక్తులు అమృత గుండంలో స్నానాలు చేసి స్వామివారి దర్శనం చేసుకున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక తెలంగాణలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు.

# దేశ భక్తి మాటున ద్రోహం..

### మహాశివరాత్రి జాతరలో రాజకీయాలా?

### బిఆర్ఎస్ ఫ్లెక్సీల ఏర్పాటుపై ఉత్తమ్ ఆగ్రహం

నల్గొండ,ఫిబ్రవరి18(ప్రజామంటలు): మేళ్లచెరువు మహాశివరాత్రి జాత రను రాజకీయం చేయడం మంచి పద్ధతి కాదని ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. ఎద్దుల పందాలను బీఆర్ఎస్ పందాలుగా



మార్చారని ఆరోపించారు. ఎన్నడూ లేని విధంగా గుడి ప్రాంగణంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారన్న ఉత్తమ్.. రంగులరాట్నం నిర్వాహకులను బెదిరించి పోలీసుల మధ్యవర్తిత్వంతో బీఆర్ఎస్ నాయకులు రూ.14 లక్షలు లంచం తీసుకున్నారని విమర్శించారు. ప్రభల వద్ద కూడా బల వంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అధికారం ఉంది కదా అని పోలీసులను అడ్డం పెట్టుకొని బలవంతపు వసూళ్లకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులు గురిచేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, సరైన టైంలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## రూ.7 కోట్ల విలువైన వజ్రాభరణాలతో డ్రైవర్ పరార్

### ఫిర్యాదుతో డ్రైవర్ కోసం గాలింపు

హైదరాబాద్,ఫిబ్రవరి18(ప్రజామంటలు): ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ కారు డ్రైవర్ రూ.7 కోట్ల విలువైన వజ్రాభరణాలతో పరారయ్యాడు. మాదాపూర్‌లోని మైహోం భుజ అపార్ట్‌మెంట్స్‌లో ఆభరణాల వ్యాపారం రాధిక అనే యువతి, అదే అపార్ట్‌మెంట్స్‌లో ఉండే అనూషకు రూ.50 లక్షల విలువైన జ్యువెల్లరీని ఆర్డర్ చేశారు. శుక్రవారం సాయంత్రం మధురానగర్‌లో బంధువుల ఇంటికి వెళ్లిన అనూష.. నగలను అక్కడికే పంపమని చెప్పారు. దీంతో సేల్స్‌మెన్ అక్షయ్ (30)కి ఆ నగలిచ్చి తన కారులో డ్రైవర్ శ్రీనివాస్ (26)ను తోడుగా పంపించారు. మధురానగర్ చేరుకున్న తర్వాత డ్రైవర్ శ్రీని వాస్ కారులో ఉండగా, అక్షయ్ నగలను తీసుకెళ్లి అనూషకు ఇచ్చి తిరిగి వచ్చి చూస్తే కారు లేదు. అయితే అప్పటికే సిరిగిరిరాజు జెమ్స్ అండ్ జువెల్లర్స్‌కు ఇవ్వాల్సిన రూ.7 కోట్ల విలువైన వజ్రాభరణాలు కారులోనే ఉన్నట్టు అక్షయ్ గమనించి, విషయాన్ని వెంటనే రాధికకు తెలియజేశారు. ఆ తర్వాత ఆమె ఎస్సార్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. డ్రైవర్ కోసం గాలిస్తున్నారు.

# అసత్య ప్రచారాలు చేస్తూ ట్రోల్

### యూట్యూబ్ ఛానెళ్లపై నరేశ్ ఫిర్యాదు

హైదరాబాద్,ఫిబ్రవరి18(ప్రజామంటలు): కొన్ని యూట్యూబ్ ఛానళు తమపై అసత్య ప్రచారాలు చేస్తూ, ట్రోల్ చేస్తున్నాయని నటుడు నరేష్ ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ వచ్చిన సీనియర్ నటుడు నరేష్... గతంలో తనపై, సినీ పరిశ్రమపై అసత్య ప్రచారాలు, ట్రోలింగ్ చేసిన పలు యూట్యూబ్ ఛానళ్లకు సంబం ధించిన వివరాలను పోలీసులకు సమర్పించారు. ఈ విషయంపై గతంలోనూ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశానని, కోర్టులో కేసు కూడా వేశామని తెలిపారు. కొన్ని మీడియా ఛానెళ్లు తమపై పని గట్టుకొని మరీ ట్రోల్ చేస్తున్నాయని ఆరోపించారు. అసత్య ప్రచారాలకు సంబంధించిన ఆధారాలను పోలీసులకు సమ ర్పించామన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని సైబర్ క్రైమ్ ఏసీపీ ఫిర్యాదు చేశామని నరేష్ స్పష్టం చేశారు. సినీ పరిశ్రమ, మీడియా కలిసి పని చేయాలని ఈ సందర్భంగా నరేష్ కోరారు.

# కాళేశ్వరంలో భక్తుల సందడి

### కాళేశ్వరుణ్ని దర్శిస్తే ముక్తి తథ్యం

జయశంకర్ భూపాలపల్లి,ఫిబ్రవరి18(ప్రజామంటలు): త్రిలింగ క్షేత్రాల్లో ఒకటిగా పేరొందిన శైవ పుణ్యక్షేత్రం కాళేశ్వరంలో శివరాత్రి వేడు కలకు భక్తులు భారీగా తరలిచ్చారు. వేకువజామునుంచే గోదావరి స్నానాలు ఆచరించిన భక్తులు ముక్తేశ్వరుడిని దర్శించు కున్నారు. అభిషేకాలు చేశారు. కాశీలో మరణిస్తే ముక్తి.. గోదావరి ఒడ్డున ఉన్న కాళేశ్వరుణ్ని దర్శిస్తే ముక్తి ... అనే నానుడి ఉంది. గోదావరి, ప్రాణహిత, సరస్వతీ నదుల త్రివేణి సంగమంగానూ దీనికి గుర్తింపు ఉంది. యముడు, శివుడు ఒకే పానమట్టంపై ఇక్కడ పూజలు అందుకుంటారు. ఇద్దరమూ భక్తులకు ఆరాధ్యులమవు తామని పరమేష్టి యమధర్మరాజుకు చెప్పాడట. అలా ఇది కాళేశ్వరమయింది. ఈ పుణ్య క్షేత్రానికి తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌ల నుంచి భక్తులు తరలివస్తారు. భక్తులకు ప్రసాదం విషయంలో కొరత లేకుండా భారీ సంఖ్యలో లడ్డూ, పులిహోర ప్రసాదాల తయారీని చేపట్టారు.

## ఇందుర్తి శ్రీ భవాని శంకర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన గవ్వ వంశీధర్ రెడ్డి

**చిగురుమామిడి ఫిబ్రవరి 18 ( ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గ చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో కాకతీయుల కాలంలో నాటి ప్రత్యేకత గల శ్రీ భవాని శంకర ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని





గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు యువ నాయకులు గవ్వ వంశీధర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తన మాట్లాడుతూ.... గత ఎన్నో సంవత్సరాల చరిత్ర గల కాకతీయ కాలం నాటి ఆలయ విగ్రహ పునర్ ప్రతిష్ట చేయడానికి పూనుకున్న గ్రామస్తులను అభినందించారు అనంతరం ఆలయ అర్చకులు మరియు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు వంశీధర్ రెడ్డి గారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రతిష్టించనున్న విగ్రహాల నిర్మాణం కోసం తన వంతు సహకారం అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు కాంతల శ్రీనివాస్ రెడ్డి, కంది రాజశేఖర్ రెడ్డి, డుంబాల కిరణ్, సొన్నాయిల భరత్, లక్ష్మణ చారి, సాయి, హరీష్, మల్లేశం, గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.









మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలోని వివిధ దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మున్సిపల్ చైర్మన్ డా. బోగ శ్రావణి ప్రవీణ్.

## ఎందరు ఎంత ఆపినా, ఆగని మొరం దందా

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 18 ( ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండల కేంద్రంలో జోరుగా నడుస్తున్న మొరం దందా గవర్నమెంట్ అధికారులు ఎన్నో రకాలుగా తనిఖీలు చేపట్టినప్పటికీ యధా స్వేచ్ఛగా మొరం దందా జరుపుతున్నారు. ఈరోజు శివరాత్రి



సందర్భంగా ఆఫీసర్లు వాళ్ల వాళ్ల పనిలో ఉన్నది చూసి ఉదయాన్నే నాలుగు ట్రాక్టర్లతో నిర్భయంగా హైవే రోడ్డు మీదికి వెళ్లి దాదాపు 40 ట్రిప్పులు మొరం జార కొట్టినట్టు గ్రామస్తులు తెలియజేశారు.

## దక్షిణ కాశీగా విరజిల్లుతున్న కాళేశ్వరం

### దర్శించుకున్న పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు

**మహాదేవపూర్ ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి సందర్భంగా మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పెద్దపల్లి జెడ్పీ



చైర్మన్ పుట్ట మధు శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ.... మంథని నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు శ్రీ కాళేశ్వర ఆలయం అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ 25 కోట్లు కేటాయించారని తెలిపారు. అనంతరం డిఎస్పి మాట్లాడుతూ శివరాత్రి సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా సుమారు 200 మంది పోలీస్ సిబ్బందిని పార్కింగ్ దగ్గర, గోదావరి ఘాటు దగ్గర ఏర్పాటు చేశామని అన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగుల సంఘం పాత్ర కీలకం బి. వినోద్ కుమార్

- తెలంగాణ ఉద్యోగుల సంఘం 2023 డైరీ ఆవిష్కరణ

**హైదరాబాద్ ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** తెలంగాణ ఉద్యోగుల సంఘం 2023 డైరీని మాజీ ఎంపీ, ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బి. వినోద్ కుమార్ మాట్లాడుతూ%శా%. కేసీఆర్ నాయకత్వంలో ఉవ్వెత్తున ఎగసినటువంటి తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన సంఘం తెలంగాణ ఉద్యోగుల సంఘం అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ఉద్యోగులు చేసిన పోరాట సందర్భాలను నెమరేసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యోగులందరికి ధన్యవాదాలు తెలియజేస్తూ తెలంగాణ ఉద్యోగుల సంఘం డైరీని ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే ఉద్యోగుల సంఘం చైర్మన్ ఎ. పద్మాచారి రిటైర్డ్ అయినప్పటికీ తెలంగాణ ఉద్యోగుల సమస్యలు, వాటి పరిష్కారానికి నిత్యం ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతూ తన బాధ్యత చాలా చక్కగా నిర్వర్తిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘం చైర్మన్ ఎ. పద్మాచారి మాట్లాడుతూ%శా%. తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ తో సుదీర్ఘంగా సకలజనుల సమ్మె గాని, ఉద్యోగుల గర్జన గాని పెండౌన్ గాని పొలిటికల్ గాని, ప్రతి దాంట్లో కూడా మేము కేసీఆర్ తో కలిసి పనిచేయడం మాకు చాలా గౌరవంగా ఉన్నదన్నారు. సిఎం కేసీఆర్, ప్రొఫెసర్ జయశంకర్ వినోద్ కుమార్, హరీష్ రావు, కేటీఆర్ తోటి సుదీర్ఘంగా పనిచేస్తూ తెలంగాణ సమాజానికి జరిగే నష్టాన్ని, నీళ్లు నిధులు నియామకల్లో జరిగిన నష్టాన్ని, ఉద్యోగులకు జరిగిన నష్టాన్ని, ఎక్కడెక్కడ అన్యాయం జరిగిందో చూపిస్తూ, రేవూరి ప్రకాశ్ రెడ్డి కమిటీ గాని ఉత్తంకుమార్ రెడ్డి కమిటీ కానీ రాష్ట్రపతి ఉత్తర్వులు, సిక్స్ పాయింట్ ఫార్ములా, 160 జివో అలా ప్రతి దాంట్లో అన్యాయమైనప్పుడు, సమైక్యాంధ్రుల వలన జరుగుతున్న అన్యాయాన్ని మేము బలంగా వ్యతిరేకించామన్నారు. తెలంగాణ సాధన తర్వాత తెలంగాణ యొక్క భవిష్యత్ ఏ విధంగా ఉంటుందనే విషయంలో ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్యపరుస్తూ వారిలో ఉద్యమస్ఫూర్తి కలిగించి, తెలంగాణ సాధన దిశగా వారిని ఉద్యమంలో భాగస్వాములుగా చేసిన సంఘం తెలంగాణ ఉద్యోగుల సంఘమని, ఆవిధంగా ఎంతోమందికి స్ఫూర్తిగా



నిలుస్తూ, ప్రతీ సంవత్సరం తెలంగాణ ఉద్యోగుల సంఘం డైరీని రిలీజ్ చెయ్యడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా బి.వినోద్ కుమార్ కి, గాంధీ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ జి. రాజేందర్ రెడ్డికి, మైనార్టీ చైర్మన్ అక్బర్ హుస్సేన్ కి తెలంగాణ ఉద్యోగుల సంఘం తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యోగుల సంఘం చైర్మన్ ఎ. పద్మాచారి, ప్రెసిడెంట్ ఎం. రవీంద్ర కుమార్, ప్రధాన కార్యదర్శి సి. హరీష్ కుమార్ రెడ్డి, సిటీ ప్రెసిడెంట్ ఎన్. నర్సింగ్ రావ్, చీఫ్ అడ్వాయిజర్ పి. పవన్ కుమార్ గౌడ్, జి. పద్మా ఉమెన్ వింగ్, జి. మహేశ్వర్ గౌడ్, జి. జాకబ్, ఐపీఎం ప్రెసిడెంట్ మహేష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ నిర్మల, పి. పరమేష్, టీఆరెస్ నాయకులు సైయ్యద్, సుందర్ కల్లూరి తదితరులు పాల్గొన్నారు.

## త్రికుటేశ్వరాలయం ను దర్శించుకున్న మంజులరెడ్డి, సురేందర్ రెడ్డి, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, సీఐ శ్రీనివాస్, 'ప్రజామంటలు రిపోర్టర్ ఆదిరెడ్డి'





**భీమదేవరపల్లి ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలోని త్రికుటేశ్వరాలయంలో, శివాలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి. గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులున్నారు. త్రికూటేశ్వర ఆలయాన్ని సందర్శించిన జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, సీఐ శ్రీనివాస్, ప్రజామంటలు భీమదేవరపల్లి రిపోర్టర్ ఆదిరెడ్డి, మంజులక్క యువసేన సభ్యులు. ఆహ్వానించిన గ్రామస్తులకు, ఆలయం కమిటీ సభ్యులకు వీరందరూ ధన్యవాదములు తెలియచేశారు. త్రికోటేశ్వర ఆలయానికి సందర్శించే భక్తులకు జయశంకర్ ట్రస్టు తరపున కందుకూరి జగదీశ్వర్ 6,000 వాటర్ బాటిల్స్ అందించగా గ్రామ సర్పంచ్ శాంతి కుమార్, ఉప సర్పంచ్ యుగంధర్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు ఏనుగు ముత్యంరెడ్డి పంపిణీ చేశారు. మారుమ్రోగిన శివనామ స్మరణ. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని కన్నులారా దర్శించుకొని ధన్యులయ్యారు.











## కాళేశ్వరంలో పోటెత్తిన భక్తులు

**మహాదేవపూర్ ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వర ముక్తేశ్వర ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా పోటెత్తిన భక్తులు తెల్లవారుజాము నుండి మొదలుకొని క్యూలైన్లలో కిక్కిరిసిపోయారు. భక్తులు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ నుండే



కాక పక్కనే ఉన్న మహారాష్ట్ర చత్తీస్గడ్ నుండి భక్తులు కూడా రావడం వచ్చిన భక్తులు త్రివేణి సంగమం స్థానాలు ఆచరించి భక్తి తో శివనామ స్మరణతో ఆలయ ప్రాగణం మోగింది. కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్న ప్రజలు శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర పుణ్యక్షేత్రం ముఖ్యంగా శివరాత్రి రోజు భక్తుల కోలాహలం ఎక్కువగా ఉంటుంది దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకే ప్రాణపటంపై లింగాకృతిలో యముడు శివుడు కలిగి ఉండటం ఇక్కడి విశేషం కాలుడు ఈశ్వరుడు కొలువై ఉండటంతో కాళేశ్వరం గా పేరు వచ్చిందని పురాణాలు చెప్పుతున్నాయి భక్తులు ముందుగా యమలింగాన్ని తర్వాత శివలింగాన్ని అభిషేకిస్తూ స్పర్శ దర్శనం చేసుకుంటే పుణ్యలోక ప్రాప్తి కలుగుతుందని



అనాది నుండి ప్రజలు నమ్ముతున్నారు. పురాణాల ప్రకారం యమలోకంలో పాపాత్ములు తగ్గి ఉక్కు స్తంభం చల్లారిపోయి ఆయుధాలు చల్లారిపోయి తుప్పు పడుతుండటంతో శివుని అనుగ్రహం పొందేందుకు యముడు తపస్సు చేశాడని ఆయన తపస్సుకు మెచ్చి కాళేశ్వర క్షేత్రంలో శివుని పక్కనే లింగాకారంలో వెలుస్తావని యముడు వరం పొందాడని చరిత్ర చెబుతుంది.



భీమదేవరపల్లి మండల ముల్కనూర్ త్రికూటేశ్వర ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భక్తులకు సుమారు 6000 ఉచిత వాటర్ బాటిల్లను పంపిణీ చేసిన జయశంకర్ ట్రస్టు సభ్యులు కందుకూరి జగదీశ్వర్. పాల్గొన్న గ్రామ సర్పంచ్ శాంతి కుమార్, ఉప సర్పంచ్ యుగేందర్, బీఆర్ఎస్ నాయకులు ఏనుగు ముత్యంరెడ్డి, ప్రజామంటలు రిపోర్టర్ ఆదిరెడ్డి, తదితరులు

## బండ మైసమ్మ నగర్‌లో బీజేపీ కార్నర్ మీటింగ్

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** రాష్ట్రం ఆవిర్భావం రోజున మిగులు ఆదాయం కలిగి ఉన్న తెలంగాణను ప్రస్తుతం లక్షల కోట్ల రూపాయల అప్పులను తెచ్చిపెట్టిన సీఎం కేసీఆర్ అప్పుల ఊబిలోకి నెట్టేశారని బీజేపీ నేతలు



విమర్శించారు. సనత్ నగర్ నియోజకవర్గం బన్సీలాల్ పేట డివిజన్ బండ మైసమ్మ నగర్ లో నిర్వహించిన ప్రజాగోస-బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్ లో పలువురు బీజేపీ నాయకులు మాట్లాడుతూ.... ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కొల్పోయిన బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ ప్రెసిడెంట్ శ్యాంసుందర్, పార్లమెంటరీ ఇంచార్జ్ టి. రాజశేఖర్ రెడ్డి, నాయకులు ఉమేశ్ ఖండేల్వాల్, ఎస్. రాజు, వై. సురేశ్, స్పందన, రమేశ్, కుర్మ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన మర్పల్లి శివాలయంలో మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి పూజలు

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి తమ కుటుంబసభ్యులతో కలసి శనివారం వికారాబాద్ జిల్లా మర్పల్లి గ్రామంలోని శివాలయాన్ని సందర్శించారు. మహాశివరాత్రి సందర్భంగా శివుడి సన్నిధానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా శశిధర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..గ్రామ శివాలయంలోని శివలింగాన్ని మహాసాధ్వి " మా ఆనందమయీ " స్వయంగా 1976 లో అప్పటి ఉత్తరప్రదేశ్ గవర్నర్ , తమ తండ్రి మర్రి చెన్నారెడ్డికి ఇచ్చారని, ఆ శివలింగాన్ని స్థానిక ఆలయంలోని ప్రాచీన శివలింగం భిన్నంగా ఉండటంతో ఆ స్థానంలో



దీనిని ప్రతిష్ట చేయడం జరిగిందన్నారు. ఆలయాన్ని తండ్రి మర్రి చెన్నారెడ్డి 1964 లో నిర్మించినట్లు వివరించారు. చాలా మహిమ కలిగిన ఆలయంలో ఈ శివలింగం చాలా ప్రత్యేకమైనదని, అందుకే ప్రతి ఏడాది మహాశివరాత్రి రోజున తమ ఫ్యామిలీ మెంబర్స్ తో కలసి ఇక్కడికి వచ్చి శివదర్శనం చేసుకొని పూజలు చేయడం సంప్రదాయంగా వస్తుందన్నారు. ఈ విషయాన్ని మర్రి శశిధర్ రెడ్డి తన ట్విట్టర్ లో కూడ పేర్కొన్నారు.

## నేటి క్రీడోపాధ్యాయులకు అతనే గురువు

### గురుదేవా మీ జన్మదినోత్సవం మాకు పండగ రోజు

**జగిత్యాల ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** ఉమ్మడి కరీంనగర్, నేటి జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఎంతో మంది బాలలు, బాలికలను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్ది, జగిత్యాల బాస్కెట్ బాల్ ఆటకు తలమానికమై, రాష్ట్రంలో ఉన్న వ్యాయామ ఉపాధ్యాయులకు తమ మాటలతో ఆ మాటల నుండి ప్రేరేపించిన ఆటలతో ఎంతోమంది విద్యార్థులకు చదువుతోనే కాదు ఆటలతో జీవితాన్ని గెలువవచ్చు అనే ధైర్యాన్ని నింపిన పడాల వంశోద్దారకులు మార్గదర్శక%శీ%గా నిలిచి, వ్యాయమ



ఉపాధ్యాయ వృత్తి ప్రధాన ధ్యేయంగా కలిగి, తోబుట్టువుల సహచార్యంలో క్రీడాజ్యోతి ద్వారా ఎన్నో కుటుంబాలలో వెలుగులు నింపుతున్న పడాల విశ్వప్రసాద్ సార్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన తన శిష్య బృందం. ఈ సందర్భంగా పడాల విశ్వప్రసాద్ సార్ నిండు నూరేళ్ళు సంతోషంగా అయుర్ ఆరోగ్యాలతో ఆనందంగా ఉండాలని మనస్ఫూర్తిగా దేవుణ్ణి కోరుకుంటున్నారు.

# వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు

**ఎములాడ రాజన్నకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు**

**తెచ్చిన దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి దంపతులు**

**వేములవాడ ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఎములాడ



రాజన్నకు దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి దంపతులు రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం రాజరాజేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తరపున ఏఈవో హరీంద్రనాథ్ స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. కాగా, శివరాత్రి సందర్భంగా వేములవాడకు భక్తులు పోటెత్తారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు.

# దశాబ్దాల నీటి గోసకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్


**రాయికల్ ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** పట్టణ 3వ వార్డు తురుక కాశి నగర్ లో గత కొన్ని దశాబ్దాలుగా ఉన్న నీటి సమస్య కు పరిష్కారంగా 30 లక్షల నిధులతో నీటి టాంక్ నిర్మిస్తుండగా నేడు నీటి టాంక్ నిర్మాణ పనులను



రాయికల్ పట్టణ నాయకులతో కలిసి పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను కలిసిన స్థానిక ప్రజలు ఎన్నో ఎండ్లుగా నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న గానీ నాయకులు ఎన్నికల హామీ లకే పరిమితం అయ్యారని ఏ ఒక్క నాయకుడు పట్టించుకోలేదని,నేడు టాంక్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి నీటి గోసకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హనుమాండ్లు, వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి, కౌన్సిలర్ సాయి, పట్టణ అధ్యక్షుడు ఇంతియాజ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ 'గుడికోట త్రికూట ఆలయం' లో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పూజలు

**రాయికల్ ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** పట్టణంలోని గుడికోట త్రికూటాలయంలో స్వామి వారిని దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వహించిన





జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హనుమాండ్లు, వైస్ చైర్మన్ గండ రమాదేవి అచ్యుతరావు, పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇంతియాజ్, జెడ్పీటీసీ అశ్విని జాదవ్, కౌన్సిలర్లు , కోఆప్షన్ సభ్యులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**జనగామ జిల్లా సోమేశ్వర ఆలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును పరిశీలించిన డాక్టర్ సుగుణాకర్ రాజు, డిఆర్డిఏ రాం రెడ్డి, డాక్టర్ సుధీర్ కుమార్**

# లొత్తునూర్ ఆలయంలో కొప్పుల ఈశ్వర్ దంపతులు

- **శ్రీ గట్టు ఆంజనేయ స్వామి దేవాలయంలో డిసిసీ అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్**

**గొల్లపల్లి ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** లొత్తునూర్ ఆలయంలో పూజలు చేస్తున్న కొప్పుల ఈశ్వర్ దంపతులు. లక్ష్మీపురం ఆలయంలో పూజలు చేస్తున్న డిసిసి అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్.



శివనామ స్వరాలతో మార్మోగిన ఆలయాలు ఘనంగా మహాశివరాత్రి జాతర ఉత్సవాలు, గొల్లపల్లి మండలంలోని పలు ఆలయాలు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు శివనామస్మరణంతో శనివారం మార్మోగాయి ప్రజలు మహాశివరాత్రి పర్వదినంగా ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని రాపల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, లొత్తునూరు శ్రీ రాజరాజేశ్వరి దేవాలయం చిలువ్వకొడూరు రామలింగేశ్వర స్వామి శ్రీరాములపల్లిలో శ్రీ భక్త మార్కండేయ స్వామి రాఘపట్నంలో, శ్రీ రాజరాజేశ్వర దేవాలయం లక్ష్మీపూర్ లోని శ్రీ గట్టు ఆంజనేయ స్వామి దేవాలయం గొల్లపల్లి మండల కేంద్రంలోని శివాలయంలో మహాశివరాత్రి జాతర ఉత్సవాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ పూజలు వేదమంత్రోచనాలతో నడుమ శివపార్వతుల కళ్యాణ మహెూత్సవం కార్యక్రమాన్ని కనుల పండుగ నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి కళ్యాణ మహెూత్సవం తిలకించారు స్వామివారి శివలింగమునకు దర్శించుకుని నిషా పూజ ఒడిబియ్యం మంత్ర పూజ తదితర కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు అనంతరం గ్రామంలోని పురువీధుల్లో పార్వతీ పరమేశ్వరుల స్వామి సేవ పల్లకి ఊరేగింపు నిర్వహించారు. మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్



దంపతులు మండలంలోని లొత్తునూర్ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆయన సతీమణి స్నేహలత దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మండలంలోని లక్ష్మీపూర్ శ్రీ గట్టు ఆంజనేయ స్వామి దేవాలయంలో డిసిసీ అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

**జనగామ ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా రఘునాథపల్లి మండల వ్యాప్తంగా శివాలయాలు ఉత్సవ శోభను సంతరించుకున్నాయి. మహాశివరాత్రి ని భక్తులు పవిత్రంగా ఉదయాన్నే శివుని దర్శించుకుని తమ కోరికలను తీర్చుకున్నారు శనివారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో అత్యంత వైభవంగా రంగ రంగ వైభవంగా మహా శివునికి ప్రత్యేక పూజలు , అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. వివిధ ఆలయాలు విద్యుత్ దీప కాంతులతో విరాజిల్లాయి శివనామస్మరణతో ఆలయాలు మారుమోగాయి అర్చకులు తీర్థప్రసాదాలతో పాటు జాగారం నిర్వహించే భక్తులకు ఇలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ చెర్మన్ కూరెళ్ల పెద్ద ఉపేందర్ గుప్తా రేణుక దంపతుల నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయంలో అభిషేకం నిర్వహించడం జరిగింది. ఆలయం ప్రధాన అర్చకులు పిండిపోలు శ్రీనివాస్ శర్మ ప్రతి నిత్యం ఆలయంలో పూజలు నిర్వహించడంతో పాటు ఓంకార నాదంతో మహాశివునికి పూలు పండ్లతో అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూరెళ్ల వేద కుమార్, వినయ్ కుమార్, సీనియర్ పాత్రికేయులు చింతకింది కృష్ణమూర్తి, కరీంకొండ ప్రదీప్, కోళ్ల



కిరణ్ కీర్తన, ఇమ్మడి శెట్టి కనకరాజు, యాకయ్య, ఈశ్వర్ మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నానో మెటీరియల్ పేటెంట్ టెక్నాలజీ లైసెన్స్ గిగాంటో టెక్నాలజీకి బదిలీ చేసిన నిట్ (వరంగల్ )

**హన్మకొండ ఫిబ్రవరి 18 ( ప్రజామంటలు):** నిట్ (వరంగల్) మూడు సూక్ష్మ పదార్థాల పేటెంట్ టెక్నాలజీలను గిగాంటో టెక్నాలజీ కి ఎల్ఎల్ పి, అహ్మదాబాద్కి లైసెన్స్ బదిలీ చేసింది. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్లోని డిపార్ట్మెంట్ ఆఫ్ కెమికల్ ఇంజినీరింగ్ లో ప్రొఫెసర్ శిరీష్ హెచ్. సోనావానే మరియు అతని పరిశోధన బృందం నానో మెటీరియల్స్ తయారీకి మూడు మెరుగైన సాంకేతికతలను రూపొందించారు. ఐరన్ ఆక్సైడ్, కాల్షియం కార్బోనేట్ మరియు నానోసెల్యులోజ్ కోసం నానోటెక్నాలజీకి భారతీయ పేటెంట్ ఇవ్వబడింది. సాంకేతికత బదిలీ ఒప్పందం ద్వారా, సాంకేతికత యొక్క లైసెన్సింగ్ మరియు రాబడి భాగస్వామ్యానికి హక్కులను మంజూరు చేస్తుంది. ఈ మూడు సాంకేతికతలు నేడు అహ్మదాబాద్ లోని గిగాంటో టెక్నాలజీస్ ఎల్ఎల్ పి, కి బదిలీ చేస్తూ.. డైరెక్టర్ ప్రొ. ఎన్.వీ. రమణారావు, గిగాటో గ్రాన్యూల్స్ డైరెక్టర్ ఆదిత్య ప్రతాప్సింగ్ ఒప్పందాలపై సంతకాలు చేశారు. నానో మెటీరియల్స్ ఉత్పత్తి కోసం ఇంటెన్సిఫైడ్ టెక్నాలజీలను నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్లోని కెమికల్ ఇంజినీరింగ్ విభాగంలో ప్రొఫెసర్ శిరీష్ హెచ్. సోనావానే మరియు అతని బృందం అభివృద్ధి చేశారు. భారతీయ పేటెంట్తో సాంకేతికత మంజూరు చేయబడటం విలువైనది. టెక్నాలజీ బదిలీ గురించి, నిట్ వరంగల్లోని కెమికల్ ఇంజినీరింగ్ విభాగంలో ప్రొఫెసర్ శిరీష్ హెచ్. సోనావానే తన బృందం తో మాట్లాడుతూ, "నానోపార్టికల్స్ సంశ్లేషణ కోసం తీవ్రతరం చేసిన విధానం ఆర్థికంగా ఉంటుంది.




ఈ కొత్త సాంకేతికతల అమలు, పర్యావరణంలో రసాయనిక కలుషితమైన ఉత్సర్గాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది". సూక్ష్మ పదార్థాల సంశ్లేషణ ప్రక్రియలలో పురోగతి నేరుగా వినియోగదారు ఉత్పత్తుల ధరను తగ్గించడంలో సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలు శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# ఘనంగా భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి కళ్యాణం

- **పాల్గొన్న ఎమ్మెల్యే రాజయ్య**
- **పది వేల మందికి పైగా హాజరైన భక్తులు**

**వేలేరు ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామశివారులో ఉన్న గట్టు మల్లిఖార్జున స్వామీ స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు చేసారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎమ్మెల్యే రాజయ్య పట్టువస్త్రాలు సమర్పించారు. స్వామి వారి కళ్యాణానికి గ్రామ పంచాయతీ పాలకవర్గం తరపున సర్పంచ్ గోదల రాజిరెడ్డి దంపతులు తలంబ్రాలు, పట్టువస్త్రాలు, సమర్పించారు. దాదాపు పది వేల మందికి పైగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు



ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకుని ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భ్రమరాంబిక కేతకి సమేత మల్లికార్జున స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే రాజయ్య కు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గట్టు మల్లన్న ఆలయంలో



చెల్లించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేశిరెడ్డి సమ్మిరెడ్డి, జడ్పీటీసీ చాడ సరిత, ఉత్సవ కమిటీ చైర్మన్ రవియాదవ్, ఆలయకమిటీ, అర్చకులు, అధికారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**రాయికల్ ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** మండలంలోని సింగరావు పేట్, శ్రీరామ్ నగర్ గ్రామంలో 10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ అభివృద్ధి



పనులకు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. సర్పంచులు రామ్మోహన్ రావు,రాజమౌళి, ఉప సర్పంచ్ లు భీమయ్య, సరిత శ్రీనివాస్, మండల కో ఆప్షన్ ముఖీద్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తలారి రాజేష్, బర్కం మల్లేశం, రవి, ఏఈ ప్రసాద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**జనగామ జిల్లా కేంద్రంలో గీతాశ్రమంలో శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించగా పాల్గొన్న అయ్యగారు రాజు, గుజ్జుల నారాయణ, కాసుల శ్రీనివాస్, బచ్చు బాల నారాయణ, ప్రభాకర్ సేటు, మహిళలు భక్తులు**

# ఆర్య సమాజ్లో ఘనంగా రుద్రయాగం భక్తి శ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలు

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వారాసిగూడ మేడిబావి ఆర్యసమాజ్ లో శనివారం వేద పండితుల మంత్రోశ్చరణాల మధ్య ఘనంగా రుద్రయాగాన్ని నిర్వహించారు. యాగంలో దాదాపు 150 మంది దంపతులు పాల్గొని, శివుడికి పూజలు చేశారు. గత దశాబ్దాల కాలం నుంచి తాము మహాశివరాత్రి రోజున



రుద్రయాగాన్ని నిర్వహిస్తున్నామని, భక్తులకు యజ్ఞ సామాగ్రి, నెయ్యి, పాత్రలు ఆర్య సమాజ్ తరపున సమకూర్చుతున్నట్లు ప్రెసిడెంట్ ఎం.ఆర్.రవీందర్ తెలిపారు. జయరాజ్ ఆర్య, బసంత పౌరహిత్యంలో రుద్రయాగం జరిగింది . కార్యక్రమంలో ఆర్య సమాజ్ ప్రెసిడెంట్ ఎం.ఆర్.రవీందర్, జనరల్ సెక్రటరీ టి.శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ హనుమంతరావు, వైస్ ప్రెసిడెంట్ జి.రాజు, భానుప్రకాశ్, యశ్వంత్, నర్సింగ్రావు, పృథ్వీరాజ్, ఎం.ఆర్. అనురాజ్, శ్రవన్ కుమార్, తారాబాయి, శ్రీకిరణ్, రాణా ప్రతాప్, రవి, గోవింద్, రాజ్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహా స్వామిని దర్శించుకున్న తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొ. కోదండరాం.

**ఆశీర్వచనం అందించిన ఆలయ పండితులు**

**ధర్మపురి ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** గోదావరి పరిసరాలను ఆయన సందర్శించారు. ప్రజా సమస్యలను తెలుసుకొని అనంతరం ధర్మపురి సమస్యలపై కోదండరాం విలేఖరులతో మాట్లాడారు. తెలంగాణ జన సమితి







జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు, కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ కంతి మోహన్ రెడ్డి, నాయకులు శంకర్, కంతి రమేష్, పసునూరి శ్రీనివాస్, తరుణ్, అక్షయ్, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన నాగారపు ఎల్లయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి

**జనగామ ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం బిఎస్ఆర్ కె ఎస్ జనగామ జిల్లా దేవరుప్పుల మండలం అపిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నాగారపు ఎల్లయ్య శుక్రవారం రాత్రి అనారోగ్యం మృతి చెందగా విషయం తెలవగానే రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాచమల్ల కొమురయ్య



వారితోపాటు జనగామ జిల్లా అధ్యక్షులు వాతల యాదగిరి జనగామ జిల్లా కార్యదర్శి కొమ్మ గళ్ళ కృష్ణ జనగామ జిల్లా కార్యవర్గ సభ్యులు బలుగుల శ్రీనివాస్ వీరు కలిసి మృతదేహానికి పూలమాలవేసి వారి కుటుంబాన్ని పరామర్శించారు. కొమురయ్య మాట్లాడుతూ పెయింటర్ కార్మికుడు అతి చిన్న వయసులో కెమికలు పెయింటర్ వాసన పడక పుట్టి పెట్టిన మేస్త్రి పేపర్ కొట్టే క్రమంలో దుమ్ము లివర్ మీద పడి గుండె శ్వాస ఆడక ఇలా చాలామంది పెయింటర్ కార్మికులు చనిపోయారన్నారు. తక్షణమే ప్రభుత్వం వారికి సరియైన ట్రీట్మెంట్ చేయించాలని ప్రభుత్వం వెంటనే ప్రతి కార్మికుని కుటుంబానికి ఈఎస్ఐ హాస్పిటల్ సౌకర్యం కల్పించాలని,ప్రభుత్వం ఆ కుటుంబం వీధిన పడేసి అవకాశం ఉన్నందున ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు నగరపు యాకయ్య, పులిగిల్ల యాకయ్య, రమేష్, కుమార్, నాగరపు రమేష్, తదితరులు పాల్గొన్నారు.



శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం (శివాలయము) జనగామ పాత బీట్ బజార్ లో జరిగిన మహాశివరాత్రి వేడుకల్లో కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త

## పొట్లపల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్న పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ 18 ఫిబ్రవరి (ప్రజామంటలు):** మహాశివరాత్రి సందర్భంగా మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ నేడు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి



హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామంలో శ్రీ స్వయంభు రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ.... ఈ రాజరాజేశ్వర స్వామి ఆలయం దిన దినం ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో అదేవిధంగా ఈ ప్రాంతమంతా అభివృద్ధి చెందే విధంగా రాజరాజేశ్వర స్వామి వారి ఆశీర్వచనాలు ఉండాలని ఆ లయకారుని దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ మహా శివరాత్రి సందర్భంగా ఆ ముక్కంటిని వేడుకుంటున్నానని అన్నారు.

## శ్రీ రుద్రరామేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన "ముస్లిం దంపతులు"

**వేలేరు ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** వేలేరు మండల కేంద్రంలోని శ్రీ రుద్ర రామేశ్వర స్వామి దేవస్థానంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వేలేరు గ్రామ ఉప సర్పంచ్ దంపతులు సద్దాం హుస్సేన్ సులోచన భక్తులతో



కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గ్రామ దేవతలైన శ్రీ లక్ష్మీ, నాభిశిలా, భూలక్ష్మీ దగ్గర నీటితో శుభ్రం చేసి భక్తులతో కలిసి పూజలు నిర్వహించారు. మహా శివుని వేడుకుంటూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని వేడుకుంటూ అలాగే అందరికీ మహాశివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## సస్పెన్స్ థ్రిల్లర్‌గా ..వినరో భాగ్యం విష్ణుకథ !

చిన్న చిత్రాలకు ప్రీ రిలీజ్ క్రేజ్ రావడం అరుదు. టీజర్, ట్రైలర్, పాటలు బాగుంటునే అలాంటి ఇంప్రెషన్ పడుతుంది. ఇలా ఫస్ట్ టీజర్ తోనే ప్రేక్షకుల్లో ఆసక్తి రేపిన సినిమా వినరో భాగ్యము విష్ణు కథ. కిరణ్ అబ్బవరం హీరోగా నటించిన ఈ సినిమా ఈవారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. తిరుపతి నేపథ్యంగా సాగే కథ ఇది. ఇక్కడ అవసరంలో ఉన్న వారికి సాయం చేసే యువకుడు విష్ణు (కిరణ్ అబ్బవరం). లైబ్రేరియన్ గా ఉద్యోగం చేస్తుంటాడు. తల్లిదండ్రులు లేని అతను తాత (శుభలేక సుధాకర్) దగ్గర పెరుగుతాడు. జగమంత కుటుంబం నాది అనుకోవాలని తాత తన చిన్నప్పుడు చెప్పిన విషయాన్ని బాగా గుర్తుపెట్టుకుంటాడు విష్ణు. యూట్యూబ్ లో వీడియోలు, రీల్స్ చేసే దర్శన (కశ్మీర పరదేశి) నైబర్ నెంబర్ కాన్సెప్ట్ తో విష్ణుకు పరిచయం అవుతుంది. ఇద్దరి మధ్య ప్రేమ మొదలవుతుంది. ఇదే క్రమంలో శర్మ (మురళీశర్మ) కూడా పరిచయం అవుతాడు. వీళ్లు ముగ్గురు కలిసి సరదాగా వీడియోలు చేస్తుంటారు. పాపులర్ అవ్వాలంటే వైరల్ వీడియోస్ చేయాలని, లైవ్ మర్డర్ కాన్సెప్ట్ కోసం డమ్మీ తుపాకీతో శర్మను కాలుస్తుంది దర్శన. ఈ ప్రయత్నంలో నిజమైన తూటా తగిలి శర్మ మరణిస్తాడు. ఈ ఘటన చూసి విష్ణు షాక్ అవుతాడు. దర్శన డమ్మీ గన్ స్థానంలో నిజమైన తుపాకీ ఎలా వచ్చింది. ఈ హత్య కేసు నుంచి దర్శనను హీరో ఎలా కాపాడాడు. ఈ కేసుకు గ్యాంగ్ స్టర్ రాజన్ (శరత్ లోహితస్వ), రాజకీయ నాయకుడు (కేజీఎఫ్ లక్కీ లక్ష్మణ్)కు ఉన్న సంబంధం ఏంటి అనేది మిగిలిన కథ. స్టార్ హీరో సినిమాలకు సాధారణ కథలు చాలు. వాటినే పక్కా మాస్ ఎంటర్ టైనర్స్ అంటూ తెరపైకి తీసుకొస్తారు. కానీ చిన్న చిత్రాలను కొత్త కొత్త కాన్సెప్ట్ లే బతికిస్తాయి. నూతన దర్శకుడు మురళీ కిశోర్ అబ్బూరు ఈ చిత్రంలో అలాంటి ప్రయత్నమే చేశారు. నైబర్ నెంబర్ అనే కాన్సెప్ట్ ను ఎంచుకుని దాని చుట్టూ లవ్, యాక్షన్, థ్రిల్లర్ కథను రాసుకున్నారు. దీనికి ఎంటర్ టైన్ మెంట్, మంచి మ్యూజిక్ జోడించడంతో సినిమా ఆహ్లాదకరంగా మారింది. గ్యాంగ్ స్టర్ కు హీరో తన కథ చెప్పడంతో సినిమా మొదలవుతుంది. హీరో పొరుగువారికి సాయం చేయడం అనేది మనం గతంలో చూసినా కథనంలో ఒక ఫ్రెష్ నెస్ కనిపిస్తూ ఉంటుంది. తిరుపతి నగర నేపథ్యం కూడా ఈ



కొత్తదనంలో భాగమైంది. శర్మ హత్యకు కారణం ఎవరని తెలుసుకోవడం, దర్శనను హత్య కేసు నుంచి బయటపడేసేందుకు విష్ణు చేసే ప్రయత్నాలతో ద్వితీయార్థం కథలో ఇంట్రెస్ట్ క్రియేట్ అవుతుంది. నాయిక తండ్రికి, అతని స్నేహితుడైన మురళీ శర్మకు గతంలో ఉన్న ఫ్లాష్ బ్యాక్ కూడా కథలోని మలుపులకు బలాన్నిస్తుంది. హీరోయిన్ కశ్మీర బబ్లీగా ఆకట్టుకుంది. ఎమోషనల్ గానూ నటించి ప్రతిభ చూపించింది. మురళీ శర్మ నటనానుభవానికి శర్మ పాత్ర ఒక నిదర్శనం. హీరోయిన్ తో అతను చేసే రీల్స్ సీన్స్ అన్నీ నవ్వించాయి. పాటలు బాగున్నాయి. సినిమాటోగ్రఫీ కలర్ ఫుల్ గా ఉంది

## థియేటర్లలో దెబ్బతిన్న మైకేల్..

# 24న ఆహాలోకి రాక

టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్ కమర్షియల్ సక్సెస్ కోసం పాకులాడుతున్నాడు. బోలెడంత టాలెంట్, మంచి రూపం ఉన్నా అదృష్టం కలిసిరాక కమర్షియల్ హీరో స్టేటస్ పొందలేకపోతున్నాడు. కెరీర్ బిగెనింగ్ నుండి విభిన్న సినిమాలు చేస్తున్నా సందీప్‌కు రావాల్సినంత గుర్తింపు మాత్రం రావడం లేదు. మాస్ ఇమేజ్ కోసం కమర్షియల్ సినిమాలు తీసినా ఉపయోగం లేకుండా పోయింది. ఈ సారి ఎలాగైనా మంచి కమర్షియల్ హిట్ సాధించాలని 'మైఖేల్' వంటి పాన్ ఇండియా సినిమాతో ఇటీవలే ప్రేక్షకులు ముందుకు వచ్చాడు.రిలీజ్‌కు ముందు మేకర్స్ చేసిన ప్రమోషన్‌లు, టీజర్, ట్రైలర్‌లు ప్రేక్షకులలో ఎక్కడలేని అంచనాలు నమోదు చేశాయి. కానీ రిలీజ్ తర్వాత మేఖేల్ ఆ అంచనాలు అందుకోలేకపోయింది. పూర్తిగా కేజీఎఫ్ స్టైల్‌లో ఉండటంతో ప్రేక్షకులు ఈ సినిమాను తిరస్కరించారు. అసలు పోటీనే కాదనుకున్న రైటర్ పద్మభూషణ్ ఈ సినిమాకు గట్టిపోటీనిచ్చింది. దాంతో వారం తిరక్కుండానే సగం థియేటర్‌లను ఖాళీ చేసి వెళ్లిపోయింది. అయితే ఒక సెక్షన్ ఆఫ్ ఆడియోన్స్ మాత్రం ఈ సినిమాలో యాక్షన్ సీన్స్ బాగున్నాయని, వాటి కోసమైనా సినిమాను ఒక సారి చూసేయొచ్చని చెప్పుకొచ్చారు. ఇక ఇదిలా ఉంటే ఈ సినిమా అప్పుడే ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ సంస్థ ఆహా మేఖేల్ డిజిటల్ రిలీజ్ డేట్‌ను ప్రకటించింది. ఈ సినిమాను ఫిబ్రవరి 24నుంచి స్ట్రీమింగ్ చేస్తున్నట్లు వెల్లడించింది. పాన్ ఇండియా లెవల్లో రిలీజైన ఈ సినిమా బ్జడెట్‌లో సగం కూడా రికవరీ చేయలేపోయింది.



రంజిత్ జయంకోడి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో విజయ్ సేతుపతి, గౌతమ్‌మీనన్, వరుణ్ సందేష్ కీలకపాత్రల్లో నటించారు. సందీప్‌కు జోడీగా దివ్యాంశ కౌశిక్ నటించింది.

# టిల్లు స్క్వేర్ నాయికగా అనుపమ

నటన అందంతో పాటు అదృష్టాన్ని వెంటబెట్టుకొని వచ్చింది అనుపమ పరమేశ్వరన్. తొలి సినిమా 'ప్రేమమ్'తోనే ఈ అమ్మడు సౌత్‌లోని ప్రేక్షకులను తన ప్రేమలో పడేసింది. 'ఆఆ!', 'శతమానం భవతి' వంటి సినిమాలతో యూత్‌లో విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది. ప్రస్తుతం ఈ మలయాళ కుట్టి చేతిలో మూడు, నాలుగు ప్రాజెక్ట్‌లున్నాయి.అందులో 'టిల్లుస్క్వేర్' ఒకటి. సిద్ధూ జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. గతేడాది ఓ మోస్తరు అంచనాలతో రిలీజై బాక్సాఫీస్ దగ్గర సంచలన విజయం సాధించిన 'డీజే టిల్లు'కు సీక్వెల్‌గా ఈ సినిమా తెరకెక్కుతుంది. ఇప్పటికే రిలీజైన పోస్టర్‌లు సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. కాగా శనివారం అనుపమ బర్త్‌డే సందర్భంగా ఈ సినిమాలోని ఆమె ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో అనుపమ నోస్ పిన్ పెట్టుకుని చబ్బీగా కనిపిస్తుంది. ఈ సినిమాలో టిల్లుగాడికి జోడీగా శ్రీలీల, మడోన్నా సెబాస్టియన్, మీనాక్షి చౌదరి వంటి పేర్లు వినిపించినా మొదట అనుకున్న అనుపమనే హీరోయిన్‌గా ఫిక్స్ చేశారు. డీజే టిల్లు సక్సెస్‌తో సిద్ధూ తన కెరీర్‌ను పక్కాగా ఎ÷-లాన్ చేసుకుంటున్నాడు. ఈ క్రమంలోనే సెకండ్ పార్ట్‌కు కూడా తనే స్వయంగా కథను రాసుకున్నాడు. ఇక స్క్రిప్ట్ విషయంలో విభేదాలు రావడంతో దర్శకుడు విమల్‌కృష్ణను పక్కన పెట్టి అద్భుతం ఫేమ్ మల్లిక్ రామ్‌తో సీక్వెల్ చేస్తున్నాడు. వీలైనంత త్వరగా షూటింగ్ పూర్తి చేసి సమ్మర్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలిని మేకర్స్ సన్నాహాలు



చేస్తున్నారు. పీడీవి ప్రసాద్ సమర్పణలో సితార ఎంటర్‌టైనమెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థలు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి.

## రామబాణంలా దూసుకెళ్తాడు

గోపీచంద్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'రామబాణం'. డింపుల్ హయతి నాయికగా నటిస్తున్నది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల నిర్మిస్తున్నారు. శ్రీవాస్ దర్శకుడు. మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఈ చిత్ర మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. కుటుంబ భావోద్వేగాలతో పాటు సామాజిక సందేశమున్న సినిమా ఇదని, రామబాణంలా దూసుకెళ్లే కుర్రాడు విక్కీ పాత్రలో గోపీచంద్ నటన ఆకట్టుకుంటుందని చిత్రబృందం చెబుతున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశలో ఉన్న ఈ సినిమా వేసవి విడుదలకు సిద్ధమవుతున్నది. జగపతి బాబు, ఖుష్బూ, సచిన్ ఖేడ్కర్, నాజర్, అలీ, వెన్నెల కిషోర్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కథ : భూపతి రాజా, సినిమాటోగ్రఫీ : వెట్రి పళనిస్వామి, సంగీతం : మిక్కీ జే మేయర్.





సత్య సేవ మహిళా సంక్షేమ సంఘం జనగామ ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా జనగామ ఏరియా హాస్పిటల్ లోని రోగులకు బ్రెడ్లు, పాలు పండ్లు పంపిణీలో పాల్గొన్న గంధమల్ల మహిమారాణి, మడికొండ నరసింహ, గందమల్ల రత్నంరాజ్, గంధమల్ల యాస్మిన్, జి. మార్లిన్ గ్లోరి స్టిల్లా రెగ్జి, విజయలక్ష్మి, కె. ఇసాక్, కృష్ణ.

## బుగ్గారం సాంబశివుణ్ణి దర్శించుకున్న ప్రొ. కోదండరాం

**బుగ్గారం ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** మహాశివరాత్రి సందర్భంగ తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొ.కోదండరాం జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామంలోని సంతాన యుక్త శ్రీ సాంబశివ







నాగేశ్వరాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 24 గంటల మహా శివసంకల్ప గాన స్వరాభిషేకం నిర్వహిస్తున్న నక్కరాజు ను సన్మానించి, సన్మాన పత్రం అందజేశారు. తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు, కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ కంతి మోహన్ రెడ్డి, నాయకులు శంకర్, జనగం నర్సింగ్, కంతి రమేష్, పసునూరి శ్రీనివాస్, తరుణ్, అక్షయ్, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాస్, నాగ్ అశ్విన్ కాంబో

### ప్రాజెక్ట్ -ఐ..స్పెషల్ పోస్టర్ విడుదల

వరుస ఫ్లాప్‌లను పట్టించుకోని ప్రభాస్.. ఫలితం ఎలా ఉన్నా వరుసగా సినిమాలు చేస్తున్నాడు. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో మూడు సినిమాలున్నాయి. అందులో 'ప్రాజెక్ట్-ఐ' ఒకటి. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతుంది. ఇప్పటికే రిలీజైన ప్రీ లుక్ పోస్టర్‌లు సినిమాపై ఎక్కడలేని అంచనాలు క్రియేట్ చేశాయి. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపకుంటుంది. ఇదిలా ఉంటే చిత్రబృందం తాజాగా ప్రభాస్ అభిమానులకు గుడ్‌న్యూస్ చెప్పింది. మహాశివరాత్రి కానుకగా ప్రాజెక్ట్-ఐ మూవీ నుండి ఓ స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేస్తూ విడుదల తేదిని ప్రకటించారు. ఈ సినిమాను వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకులు ముందుకు తీసుకురానున్నట్లు తెలిపారు. ఒక పెద్ద చేయి, దానిని టార్గెట్ చేస్తూ ముగ్గురు వ్యక్తులు.. చుట్టు పక్కల పెద్ద పెద్ద మిషన్‌లు, కూలిపోతున్న అపార్టుమెంట్స్ ఇలా పోస్టర్‌తోనే సినిమాపై ఎక్కడలేని క్యూరియాసిటీ క్రియేట్ చేశారు. పోస్టర్‌లో పెద్దగా ఏమీ రివీల్ చేయలేదు కానీ ఫ్యూచర్‌కు సంబంధించిన సెటప్ అని తెలుస్తుంది. ఇప్పటి వరకు టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్‌తో బోలెడన్ని సినిమాలు వచ్చాయి. కానీ నాగ్ అశ్విన్ ఈ సినిమాను సరికొత్త రీతిలో ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని ఇవ్వబోతున్నట్లు ఇప్పటి వరకు రిలీజైన పోస్టర్‌లు, వీల్ వీడియోలు చూస్తే తెలుస్తుంది. రీఇన్వెంటింగ్ ది వీల్ అంటూ రిలీజ్ చేసిన వీడియోకు విశేష స్పందన వచ్చింది.

## వెబ్ సీరిస్ పులిమేక కథలో లావణ్య త్రిపాఠి

పేరుకు తగ్గట్టు గ్లామర్‌తోనే కాకుండా పెర్‌ఫార్మెన్స్‌తోనూ ఆకట్టుకుంది లావణ్య త్రిపాఠి. అందుకే ఎంట్రీ ఇచ్చి పదేళ్లయినా సక్సెస్ ఫెయిల్యూర్స్‌తో సంబంధం లేకుండా హీరోయిన్‌గా కొనసాగుతోంది. ఈసారి ఓ పూర్తిస్థాయి యాక్షన్ రోల్‌లో నటించిందామె. 'పులి మేక' పేరుతో రూపొందిన ఈ వెబ్ సిరీస్ ఫిబ్రవరి 24 నుండి స్ట్రీమింగ్ కానుంది. ఆది సాయి కుమార్, సిరి హన్మంత్, సుమన్, రాజా ఇతర ముఖ్యపాత్రలు పోషించారు. ఈ ఒరిజినల్ సిరీస్ ట్రైలర్‌ను శుక్రవారం రామ్ చరణ్ లాంచ్ చేసి బెస్ట్ విషెస్ చెప్పాడు. పోలీస్ డిపార్ట్‌మెంట్‌ను టార్గెట్ చేసిన ఓ సీరియల్ కిల్లర్ పోలీసులను చంపుతుంటాడు. ఆ కేసును ఇన్వెస్టిగేట్ చేసేందుకు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌ను ఏర్పాటుచేస్తారు. దానికి హెడ్ కిరణ్ ప్రభగా నటిస్తోంది లావణ్య త్రిపాఠి. అదే టీమ్‌లో ఫోరెన్సిక్ టీమ్ మెంబర్ ప్రభాకర్ శర్మగా ఆది కనిపిస్తున్నాడు. ఈ కేసును లావణ్య ఎలా సాల్వ్ చేసింది.. ఇంతకు ఆ హత్యలు చేస్తున్న పులి ఎవరు అనేది అసలు కథ. కోన ఫిల్మ్ కార్పొరేషన్, జీ5 సంస్థలు కలిసి నిర్మించిన ఈ వెబ్ సిరీస్.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషలతో పాటు నార్త్ ఇండియన్ లాంగ్వేజెస్‌లోనూ స్ట్రీమింగ్ కానుంది.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com